

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 11 జనవరి 2025 16 పేజీలు


## 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్

# రైల్వే లేన్ పనులు పూర్తి

- భూసేకరణ వల్లే రైల్వే లేన్ నిర్మాణ పనుల్లో జాప్యం
- రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణను వేగవంతం చేయాలని కోరుతున్నా
- మార్చి నాటికి అందుబాటులోకి ఆధునాతన కరీంనగర్ రైల్వే స్టేషన్
- రూ.60 కోట్లతో అతి త్వరలో కొత్తపల్లి స్టేషన్ నిర్మాణం పూర్తి
- 3 నెలల్లో జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీని అందుబాటులోకి తెస్తాం
- అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో చేపట్టిన రైల్వే లేన్ నిర్మాణ పనులు జాప్యం కావడానికి ప్రధాన కారణం భూసేకరణ సమస్యేనని...2027 నాటికి కొత్తపల్లి -మనోహరాబాద్ రైల్వే లేన్ పనులు పూర్తి చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ (మిగతా 2లో)



## వైభవంగా

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

- గోవిందా గోవిందా నామస్మరణతో మార్మోగిన ధర్మపురి క్షేత్రం

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవసానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారు జామున నే అర్చకులు శ్రీ లక్ష్మీ సమేత యోగ, ఉగ్ర నరసింహ, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మూల విరాట్ లకు విశేష క్షీరాభిషేక ములు, నివేదన, మంత్ర పుష్పము, ఇత్యాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయత్ పూర్వం నాలుగు గంటలకు వైకుంఠ ద్వారం ఎదురుగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వేధిక పైన ముువ్వురు స్వాములను ఆశీనులను చేశారు. ఉదయ ఉదయం 5 గంటలకు మంగళ వాయి ద్యములు, వేద పండితుల మంత్రోచ్ఛ రణల మధ్య వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారలను దర్శించుకు న్నారు. వివిధ ప్రాంతాల (మిగతా 2లో)





## బాలిక కిడ్నాప్ కేసు

# ఛేధించిన పోలీసులు

- గత నెల 23న వేములవాడలో కిడ్నాప్ కు గురైన చిన్నారి
-సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ముగ్గురు నిందుతుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో అపహరణకు గురైన చిన్నారిని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు కిడ్నాప్ కేసును ఛేధించారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు (మిగతా 2లో)

## ఘనంగా

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేకువజామునే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకి (మిగతా 2లో)



# కేటీఆర్.....మీరేమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా?

- కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 8లో



## రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొని

# ముగ్గురు మృతి







**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం తక్కళ్ళపెల్లి గ్రామ సరిహద్దులో జగిత్యాల ధర్మపురి ప్రధాన రహ దారిపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా (మిగతా 2లో)



# 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లేన్ పనులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని కరీంనగర్ రైల్వే స్టేషన్, కొత్తపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. పనుల కొనసాగు తున్న తీరును పరిశీలించారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీని సందర్శించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఆశించిన స్థాయిలో సహకరించడం లేదన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ భూసేకరణ సమస్య పరిష్కారం కాకపోవడంతో చాలా చోట్ల రైల్వే లేన్, ఆర్వోబీల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందన్నారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే నిర్మాణ పనులను 2027 నాటికి పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అట్లాగే వచ్చే మార్చి నాటికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తవుతాయని తెలిపారు. 60 కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు వేగంగా కొనసాగుతుం టాయన్నారు. జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణం అనేక కారణాలవల్ల జాప్యం జరిగిందన్నారు. రాబోయే 3 నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో



కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై ఈరోజు సంబంధిత అధికారులతో సమీక్షించాను. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ను, తీగలగుట్టపల్లి ఆర్వోబీ, కొత్తపల్లి స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నా. పనులను స్పీడప్ చేయాలని అధికారులను ఆదేశించనని తెలిపారు. ఏదేమైనప్పటికీ 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లేన్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నం. ఈ రైల్వే లేన్ అందుబాటులోకి వస్తే... తెలంగాణ రాష్ట్రంలోని మెదక్, సిద్దిపేట, రాజన్న సరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాంత ప్రజలకు రైల్వే ప్రయాణం అందుబాటులోకి వస్తుంది. అట్లాగే సికింద్రాబాద్ %-% ఖాజీపేట రైల్వే లేన్ లో ఏమైనా అవాంతరాలు, ప్రమాదాలు ఏర్పడితే... కొత్తపల్లి%-%మనోహరాబాద్ రైల్వే లేన్ ద్వారా న్యూఢిల్లీకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు మెరుగవుతాయి. జమ్మికుంట మండలం ఉప్పల్ వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీ నిర్మాణంపైనా సమీక్షించడం జరిగింది. ఎందుకు జాప్యం జరుగుతోంది? కారణాలేంటని అధికారులను అడిగి తెలుసుకున్న. వాస్తవానికి 2015-16 బడ్జెట్ లోనే ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణానికి కేంద్రం ఆమోదం లభించింది. మొత్తం 54 కోట్ల 15 లక్షల అంచనా వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఒప్పందం ప్రకారం... రైల్వే శాఖ 23 కోట్ల 60 లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 30 కోట్ల 54 లక్షల రూపాయలు భరించాల్సి ఉంది. కానీ అనేక కారణాలవల్ల పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆశించిన సహకారం లభించలేదు. ప్రస్తుతం సవరించిన అంచనాల ప్రకారం ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ వ్యయం 72 కోట్ల 54 లక్షలు. ఒప్పందం ప్రకారం... రాష్ట్ర ప్రభుత్వం 57 కోట్ల 13 లక్షలు, రైల్వే వాటా 15 కోట్ల 41 లక్షలు భరించాలి. ప్రస్తుతం అప్రోచ్ రోడ్డు పనులు కూడా పూర్తయినయ్. చివరి దశలో పనులు కొనసాగుతున్నయ్. వచ్చేనెలాఖరుకల్లా నిర్మాణ పనులను పూర్తి చేసి ఉప్పల్ ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం అని తెలిపారు.

# బాలిక కిడ్నాప్ కేసు చేదించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సింగారపు లాస్య తన కూతురు సింగారపు అద్విత (4)తో కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిందని ఎస్పీ తెలిపారు. గత కొంతకాలంగా మానసిక అనారోగ్య కారణాలతో లాస్య తన భర్త సింగారపు మధు తో దూరంగా ఉంటుందన్నారు. చిన్నారితో ఒంటరిగా వచ్చిన లాస్య రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ఐదు రోజులు ఉందని,ఈ కోవలోనే బాలిక కిడ్నాప్ కు గురైందని ఆయన వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మిలటరీ కాలనీలో నివాసం ఉంటున్న ముగ్గురు మహిళలు శ్రీ రామోజీ వెంకట నరసమ్మ(50), గంభీరపు అంజావ్వ(40), కనిపురి ఉప్పమ్మ(55), అనే



మహిళలు కూడా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న లాస్యతో కలిసి ఉన్నారని ఎస్పీ వివరించారు.లాస్య మానసిక అనారోగ్య పరిస్థితిని ఆసరాగా తీసుకున్న నిందిత మహిళలు డిసెంబర్ 23న చిన్నారి అద్వితను తమతో తీసుకెళ్లారని ఎస్పీ తెలిపారు. బాలిక కిడ్నాప్ అయిన వారం తర్వాత డిసెంబర్ 30న చిన్నారి మేనమామ పాలమూరు గంగ స్వామి ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి కేసును చేదించారన్నారు. సీసీ కెమెరాలు ఆధారంగా నిందితులను గుర్తించి చిన్నారిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. చిన్నారి కిడ్నాప్ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ కొనసాగించారు. ఈ సందర్భంగా కిడ్నాప్ కేసును చేదించిన స్పెషల్ టీం సభ్యులు వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్, టాస్కోర్స్ సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ లు సుధాకర్, రమేష్, జునైద్,సిబ్బంది తిరుపతి, రాజేష్,అక్షర్, శ్రీనివాస్,మహిపాల్, ఇమ్రాన్,గోపాల్,బాబా య్ లను జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు. మీడియా సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్ ,సదన్ కుమార్, ఎస్.ఐ లు సుధాకర్, రమేష్, జునైద్, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హిందువులు మార్గశిర మాసంలో పవిత్రంగా భావించే వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలకు సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలన్నిటిని అందంగా అలంకరించారు. హుజురాబాద్ పట్టణంలోని శ్రీరామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణ కార్యక్రమం చేశారు. ఇతర ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు. తెల్లవారుజామునే భక్తులు ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుప్పావై పాటించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. పల్లకి మోయడానికి భక్తులు పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీధరాచార్యులు, నందకిషోర్ ఆచార్యులు, రామాచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ అంగన్ వాడీ కేంద్రాలలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిడిఓ శ్రీమతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు పొందే ఆహారం గురించిఅవగాహన కల్పించడం జరిగింది. మహిళా ఆరోగ్యముపై అవగాహన కల్పించడం జరిగింది. అయోడిన్ లోపం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, కిషోరా బాలికలు,తల్లులు, పిల్లలు ICDS సూపర్ వైజర్ సుల్తానా, BC ప్రదీప IGDNGO మౌనిక, అంగన్వాడీ టీచర్లు జమున,వేణుకుమారి, అన్నపూర్ణ పాల్గొన్నారు.



## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు క్యూ లైన్ లలో నిలబడి ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా గోవిందా గోవిందా నామస్మరణ చేస్తూ స్వామివారలను దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలోని స్వామివా రిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారల సేవలను శోభాయాత్రగా పురవీధుల గుండా ఊరేగించారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ సత్యప్రసాద్ లు 2025 సంవత్సరపు దేవస్థాన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ధర్మపురి క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

సేవ పెద్ద సేవలో పాల్గొని తరించారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టత ప్రవచన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారని తెలిపారు. ధనుర్మాసంలో సూర్యుడు ధనస్సులోకి ప్రవేశించిన సమయంలో వచ్చిన ఏకాదశిని వైకుంఠ ఏకాదశి చేరుకోవడం జరుగుతుందని అన్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఈ రోజు కొలవడం వలన పుణ్యఫలాలు లభిస్తాయని తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## రెండు బైక్ లు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

రెండు బైకులు ఢీ ముగ్గురు మృతి చెందారు.జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కు చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందగా చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మేడిపెల్లి మండలం కొండాపూర్ కు చెందిన వంశీ మృతి చెందాడు. ఇతడు వారం క్రితం గల్ఫ్ నుండి వచ్చి తిరుపతి ప్రసాదం బంధువులకు ఇచ్చి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. రెండు బైక్ లు ఢీ కొని ముగ్గురు యువకులు మృతి చెందగా వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## లారీ ఢీకొని మహిళ మృతి - మరో మహిళకు తీవ్ర గాయాలు

**సూర్య- సుల్తానాబాద్**

అతి వేగంగా వెళ్తున్న లారీ ఢీ కొని మహిళ మృతి చెందిన ఘటన గురువారం సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు యూరియా లోడ్ తో అతి వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద టివిఎస్ ఎక్స్ ఎల్ పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొని అక్కడే బస్ కోసం ఎదురు చూస్తున్న కల్వల ఈశ్వరమ్మ తో పాటు మరో మహిళను ఢీకొట్టడంతో ఈశ్వరమ్మ అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. లారీ లోని యూరియా బస్తాలు రాజీవ్ రహదారిపై పడిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు గాయపడిన మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలిని పోస్ట్ మార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఈశ్వరమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చామనపల్లి గ్రామంలో నూతనంగా గౌడ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .అధ్యక్షులుగా వడ్లకొండ మల్లేశం ఉపాధ్యక్షులుగా బుర్ర గంగయ్య గౌడ్ మరియు డైరెక్టర్లుగా భూసారపు వెంకటేశం గౌడ్ బండపల్లి కొమురయ్య గౌడ్ కైరి నారాయణ గౌడ్ వడ్లకొండ నారాయణ గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గుర్రం ఆంజనేయులు గౌడ్ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు మాజీ డైరెక్టర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతలు ఒక్కచోటే చేరే అపూర్వ ఘట్టమే వైకుంఠ ఏకాదశి

**సూర్య సిరిసిల్ల టౌన్**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని అన్ని వైష్ణవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.శుక్రవారం ఉదయం నుంచి స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ముక్కోటి దేవతలు ఒక్కచోట చేరిన అపూర్వ ఘట్టమే వైకుంఠ ఏకాదశి.వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిరిసిల్లలోని వైష్ణవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.తెల్లవారుజామునుండే భక్తులు భారీగా తరలివచ్చి ఆ స్వామివారిని దర్శించుకున్నారు. వందల చరిత్ర కలిగిన శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నేటి తెల్లవారుజామున నాలుగు గంటలకు వేదమూర్తులైన బ్రాహ్మణోత్వంల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని ఉత్తర ద్వారం గుండా భక్తుల దర్శనార్థం ప్రతిష్టించారు. తెల్లవారుజాము నుండి



భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో భారీగా తరలివచ్చి ఆ స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకున్నారు.ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పుణ్యం లభిస్తుందని నమ్మకం. వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గతంతో పోలిస్తే ఈసారి భక్తులను ఆకట్టుకునేలా డెకరేషన్ ఏర్పాటు చేశారు. దశావతారాలు స్వామివారిని భక్తులకు కనిపించేలా ఏర్పాటు చేశారు.వైకుంఠ వాసుని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి రావడంతో రెండు రకాల క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లను సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని సునాయాసంగా దర్శించుకునేలా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. సాక్షాత్తు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ కీమా నాయక్ తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు సంగీత విభావరి ఏర్పాటు చేశారు. స్వామివారి పాటలు పాడుతూ భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు.



### సిరిసిల్ల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సిరిసిల్ల పట్టణంలోని శ్రీశాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. భక్తులకు స్వామివారి ప్రసాద పానీయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ప్రశిష్టమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి జిల్లా ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,పిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్యలతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### నూర్ బాషా కార్యవర్గంకు ఏఎంసి మాజీ డైరెక్టర్ సన్మానం

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సంఘం అధ్యక్షులు మహమ్మద్ హైమద్, క్యాషియర్ గా మహమ్మద్ సాజిద్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజ్జు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షేబ్బీర్, సభ్యులు షాదు, అజ్జు, ఇర్ఫాన్, హబీబ్, షారుక్, అజిద్,బాబు,మజీద్, ఇస్తఫా, జావీద్, సమీర్, సల్మాన్, షాదుల్ల, సాదిక్, లతీఫ్, సాజిద్, బాబు, రఫిక్‌లు, రజాక్, అన్వర్ ఖాజా బాయ్ హెూలీ మహమ్మద్‌లు పాల్గొన్నారు.

### నేడు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దివ్యాంగులకు నేడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా పాల్గొననున్నారని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆలింకో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారా 675 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరందరికీ 70 లక్షల రూపాయల విలువైన బ్యాటరీ ట్రై సైకిల్,వినికిడి పరికరాలు, అంధుల కోసం అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొనాలని లక్ష్మీరాజ్యం కోరారు.

### ఎడ్ల పండుగ మహెూత్సవంలో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలోని రేణుక ఎల్లమ్మ వద్ద మహాలక్ష్మి రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కాటిరేవుల మహెూత్సవంకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు. వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు. తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆనవాయితీని కొనసాగించడం పట్ల సంఘ సభ్యులు అభినందించారు.

### తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ ఉద్యమ కళాకారుల బృందం**

**సూర్య గంభీరావుపేట**





రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని గంభీరావుపేట మండలంలోని తెలంగాణ ఉద్యమ కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తమ జీవితాలను సమయాన్ని ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిన కళాకారులను గుర్తించాలని, తెలంగాణ ఉద్యమాన్ని నమ్ముకుని ప్రాణాలను ఫణంగా పెట్టి చదువులన్నీ మానేసి తెలంగాణ ఉద్యమంలో కాలుకు గజ్జ కట్టి గొంతెతి పాటలు పాడిన కళాకారులకు జీవనోపాధి కల్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పిపించాలని మండల తెలంగాణ ఉద్యమ కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు.

### ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే గాలిపటాలను విద్యార్థులు ఎగరవేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండుగ విశిష్టత విద్యార్థి విద్యార్థులకు తెలియజేసేలా రంగవల్లిలు భోగి మంటలు గాలి పటంలు వంటి వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ బిల్లా ఆనందం, ఉపాధ్యాయులు చంద్రమౌళి కృష్ణ హరి, రాంప్రసాద్ ఉపాధ్యయినిలు ఉన్నారు

### తక్షశిల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల తక్షశిల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు ముగ్గులు వేయడం అందరిని ఆకట్టుకుంది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని భావన రుషి నగర్‌లో గల తక్షశిల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.సంక్రాంతి అంటే మనకు గుర్తొచ్చేది పల్లె వాతావరణం అలాంటి పల్లె వాతావరణనం ఉట్టిపడేలా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన నమూనా గ్రామం అందరిని ఆకట్టుకుంది.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి పల్లెలో జరిగే వేడుకలు ఈ సెట్టులో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.గొబ్బెమ్మలు రంగవల్లులు భోగి మంటలు వంటివి మన కళ్ళ ముందు సాక్షాత్కరించాయి.విద్యార్థుల తల్లుల ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఆచ్చమైన పల్లె వాతావరణం సృష్టించి అందర్నీ అబ్బురపరిచేలా సంక్రాంతి వేడుకల్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలు తక్షశిల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

### ఘనంగా హై స్కూల్లో రంగవళ్ళుల పోటీలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంత కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు 'ముగ్గుల పోటీలను' శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ పోటీలను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ' బాలికలు ముగ్గులు వేయడంలో ఎంతో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను ప్రదర్శిస్తారని తెలిపారు.15 మంది విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,ఆర్ రమణారెడ్డి, ఎస్.మధుసూదన్ రావు,మంజుల, ఐ.ప్రదీప్ రెడ్డి, ఎమ్.లత, పి. అనిల్ కుమార్, పి. సునీత, సి.హెచ్ పుష్పలత, ఏ.కవిత, పి.స్వప్న, సి.హెచ్.సంపత్ రావు, వి.సరిత, ఎన్.సత్తయ్య, ఫయాజ్ మహమ్మద్, ఎస్.సుజాత దేవి, ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి వేడుకల్లో భాగంగా ఆలయాన్ని రంగు రంగుల పూలతో సుందరంగా అలంకరించారు. వేకువ జామున నుండి భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసేటి భాస్కర్, గౌరవ అధ్యక్షులు బాచెట్టి మొగులయ్య, కార్యదర్శి చిలుముల గోపాలస్వామి, అయ్యప్ప స్వామి భక్తులు,దేవుడు మల్లేశం, పొన్నాల శ్రీనివాస రావు, లింగాల రాజయ్య, మెంగాని హన్మాండ్లు, సిరికొండ తిరుపతి, మదని రవి, లింగాల లింగయ్య, పులి నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ సమగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ సమగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో 13 లక్షల నిధులతో బస్తీ దావఖాన నిర్మాణానికి, 3 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 36వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ స్లాబ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి పల్లె, బస్తీ దావఖాణాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 24 పల్లె బస్తీ



దావఖానాలు మంజూరయ్యాయని తెలిపారు. బస్తీ దవాఖానాల ఏర్పాటుతో ప్రజలకు అవసరమైన టీకాలు ప్రాథమిక వైద్య సేవలు అందుతాయన్నారు. బస్తీ దవాఖాన సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. రోగం వచ్చిన తర్వాత చికిత్స కన్నా రాకుండా ముందు జాగ్రత్తలు వహించడం ఉత్తమం అన్నారు. పట్టణం లో 36 వ వార్డు పురాతన మైన వార్డు అని, వార్డు అభివృద్ధికి 1 కోటి 20 లక్షల పైగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.యావర్ రోడ్డు విస్తరణ కూడా చేస్తాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, కమిషనర్ చిరంజీవి,ఈఈ లక్ష్మణ్ రావు,స్థానిక కౌన్సిలర్ భారతి రాజయ్య, మాజీ ఎంపీటీసీ తురుక రాజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, దుమాల రాజ్ కుమార్, సుధాకర్,పవన్ గౌడ్, ఏఈ అనిల్, కౌన్సిలర్లు, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు,ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు కమిటీ సభ్యులు భోగిమంటలు వేసి, పాలు పొంగించి సంక్రాంతి పండుగను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులచే ఆటపాటలతో నృత్యం చేశారు. హై స్కూల్ విద్యార్థినులు ముగ్గులతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంపాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తామని, విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టతను, కుటుంబ సభ్యులతో మూడు రోజులపాటు జరుపుకునే గొప్ప పండుగ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మాతాజీలు కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు గొపు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకోవాలి

- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు
- కళాశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య మెట్‌పల్లి**



విద్యార్థులకు పండగ విశిష్టతను తెలియజేసేందుకు కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించి రంగవల్లుల కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినిలు వివిధ ఆకృతులలో రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి లింబగిరి స్వామి, బెజ్జారపు మురళి, సీనియర్ అధ్యాపకులు సిహెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాస్, జగపతి, మహేశ్వరి, నరసయ్య, రాజేశ్వరరావు, ప్రతిభ, సుదర్శన్, వెంకటేష్, మంజుల స్వర్ణలత,



జాకీర్, జమున, నవీన్ కుమార్, నాగేశ్వర్, అమీనా, పీరదౌసి, సాజియా, భార్గవి, బాలరాజు, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా బొడ్ల రమేష్

**సూర్య మెట్‌పల్లి**



భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా బొడ్ల రమేష్ ను బిజెపి పార్టీ అధిష్టానం రెండవసారి నియమించింది. ఈ మేరకు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎల్.ఎన్ రెడ్డి శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బొడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఏబీవీపీలో విద్యార్థి సమస్యలపై పోరాటం చేసి, యువమోర్చాలో పార్టీ అధిష్టానాన్ని గౌరవిస్తూ అధిష్టాన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు చేపట్టి క్రమశిక్షణ గల కార్యకర్తగా పేరు తెచ్చుకొని భారతీయ జనతా పార్టీలో మొదటిసారిగా పట్టణ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పార్టీ అధిష్టానం రెండవసారి పట్టణ అధ్యక్ష బాధ్యతలను కట్టబెట్టింది. తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ రావు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, సురభి నవీన్, అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ లకు బొడ్ల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సరస్వతీ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతీ విద్యాలయంలో శుక్రవారం రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు.విద్యార్థులు పాఠశాలలో అందమైన ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు.విద్యార్థులు పాఠశాలను అందంగా అలంకరించారు.హరిదాసు వేషధారణలు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆనందంతో పండుగను జరుపు కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏదులాపురం పద్మ శ్రీ, ఉపా ద్యాయులు మంద సునీత, రింకి నాయక్, థోపారపు రోజ, తొపారపు మమత, వేల్పుల లావణ్య, పాకళ్ళ సోని, కుంట రమ్య, మేడిపల్లి దివ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాటరీ షాప్‌ను ప్రారంభించిన ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు

**సూర్య-కోరుట్ల**




కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినఏఆర్ బ్యాటరీస్ షాపును కోరుట్ల పట్టణ ఎం ఐ ఎం పార్టీ అధ్యక్షుడు ముహమ్మద్ రఫీ శుక్రవారం ప్రారంభించారు. దుకాణదారులు హసీబుద్దీన్, షరీఫుద్దీన్ ఈ సందర్భంగా జగిత్యాల మజ్లిస్ కౌన్సిలర్ మహమ్మద్ రాజీయుద్దీన్లు షాపు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ సెక్రటరీ అబ్దుల్ వాజిద్, జైంట్ సెక్రటరీ అబ్దుల్ రహీం, సల్మాన్ సమీర్ నిజాం, హసీబుద్దీన్, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అలిశెట్టి జయంతి, వర్ధంతి

**సూర్య జగిత్యాల**



అభ్యుదయ తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రను వేసి, కవితా రచనా మార్గాన్ని కొత్త పంతాలోకి మళ్లించిన చిరస్మరణీయ కవి అలిశెట్టి ప్రభాకర్ అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ పేర్కొన్నారు.అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి పురస్కరించుకొని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ముందస్తుగా అలిశెట్టి ప్రభాకర్ స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాహితీవేత్త ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కట్టా వేణు అలిశెట్టి ప్రభాకర్ జీవితం రచనలు కవితా విధానాన్ని కవిత్వంలోని సున్నితత్వాన్ని గూర్చి వివరించారు. తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంలోని పద శైలి నిర్మాణాలను గూర్చి వివరించారు.తక్కువ పదాల్లో ఎక్కువ భావాలను పొదిగిన మహాకవి లక్షణం అలిశెట్టిలో సహజంగానే ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు చంద్రయ్య,రహీం,వాసవి,రామచంద్రం,సుజాత,జమున పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం ద్వారా వైకుంఠ నాథుణి దర్శించుకున్న జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా కోరుట్ల మండలంలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కుటుంబ సమేతంగా ఈరోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు దర్శనం అనంతరం అర్చకులు స్వామితో శేష వస్త్రముతో సత్కరించారు. ఆయన తోపాటు, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, బోయినపల్లి సత్య నారాయణ రావు, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతమ్ రాజం, దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రాజేష్, విట్టల రవీందర్ రెడ్డి, గంగాధర్, చిట్టిబాబు, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల పోరాట కమిటీ కార్యవర్గం ఎన్నిక

**సూర్య మెట్‌పల్లి**



ఎరుకల హక్కుల పోరాట కమిటీ మెట్‌పల్లి డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు తెలిపారు. డివిజన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన అంగడి ధనుంజయ్, ప్రధాన కార్యదర్శిగా కండ్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా లోకిని కిష్టయ్య, అంగడి జంపయ్య, లోకిని మహేష్, గౌరవ అధ్యక్షులుగా అంగడి పెద్ద పోశయ్య, ముఖ్య సలహాదారుగా అంగడి పురుషోత్తం తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## అంబిటస్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణ కేంద్రంలో గణేష్ టెంపుల్ పక్కన ఉన్న అంబిటస్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ మండల విద్యాశాఖ అధికారి వాసం భీమయ్యకు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల గుర్తింపు పేరు అంబిటస్ బదులుగా పక్కన ఇంటర్నేషనల్ పేరుతో నడుపుతు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను సమాజాన్ని మోసం చేస్తూ కనీస మౌలిక వసతులు ఫీజుల బోర్డు ఫైర్ సేఫ్టీ మొదలగునవి లేకుండా ఇష్టానుసారంగా నడుపుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా పాఠశాల వాహనానికి కూడా అవే స్టిక్కర్లు వేసినడుపుతున్నారు జిల్లా రవాణా శాఖ అధికారి కూడా చేసిన స్పందన లేదన్నారు. తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దుకు చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఇంటర్నేషనల్ అని ఏ పాఠశాలకు కూడా అను మతి లేదని ఎంఈఓ భీమయ్య తెలిపారు. అలా ప్రచారం చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రిజర్వాయర్‌లోకి సాగునీరు రాలే... నీటి విధానంపై మంత్రి స్పష్టత ఇవ్వాలే...

- ఎంత ఆయకట్టు... ఎంత మేర నీళ్లు ఇస్తరో చెప్పాలి
- రెండు పంటలకు సాగునీరు అందించాలి పదేళ్లలో ఒక్క ఎకరం ఎండకుండా సాగునీరు ఇచ్చినం
- గుండారం రిజర్వాయర్‌లోకి ఇప్పటి వరకు నీళ్లు రాలె - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు సాగు చేసే పంటలకు సాగు నీరు అందించే నీటి విధానంపై మంథని ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఎనిమిది ఫీట్ల మేర మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. రిజర్వాయర్‌లో 12ఫీట్లు ఉండే కింది ప్రాంతాలకు నీళ్లు విడుదల చేయడంతో పాటు మత్స్యసంపదను కాపాడుకోవడం ఏండ్లు గా ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే జనవరి పదో తారీఖు వచ్చినా ఇప్పటి వరకు శ్రీరాంసాగర్ నీళ్లు రాలేదని, అసలునీళ్లు వస్తయా! రావా! అనే మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత ఏడాది సైతం గుండారం రిజర్వాయర్ ద్వారా నీళ్లు వస్తాయనే నమ్మకంతో పంటలు సాగు చేస్తే నీళ్లు లేక పంటలన్నీ ఎండిపోయాయని రైతులు తీవ్రం గా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సాగునీటి విషయంలో ఇప్పటి వరకు మంత్రి స్పందించలేదని, ఏమీ మాట్లా డటం లేదన్నారు.కనీసం కలెక్టర్ ద్వారానైనా ప్రకటన చేయించలేదన్నారు. రెండురోజుల క్రితం ఎస్సారెస్పీఈఈ సాగునీటి విషయంపై మీటింగ్ పెట్టినట్లు పత్రికల్లో చూశానని, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఈఈని కలిస్తే రేవెల్లి వరకు నీళ్లు వచ్చాయని, రేపు



సాయంత్రం వరకు నీళ్లు వస్తాయని చెప్పినట్లు ఆయన తెలిపారు.కానీ కేవలం 400నీళ్లు వస్తే అవి ఇక్కడి వరకు అందవని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం శ్రీరాంసాగర్, ఎస్సారెస్పీల ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని అందించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా నీళ్లు అందించామని తెలిపారు. ఈనాడు మంత్రి మాత్రం సాగునీటి విషయంలో మాట్లా డటం లేదని, మా మాటలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో 80శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఎస్సీ ఎస్టీ బీసీల ఆకలి తీర్చాలనే ఆలోచనతోనే ప్రజాజీవి తంలోకి వచ్చామని, ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేసి దగ్గరయ్యామని, ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. మంత్రిగా ముఖ్యమంత్రితో పొగిడించుకుంటున్న మంత్రి ఇక్కడి రైతుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు, రైతులు ఓట్లు వేసి గెలిపిస్తేనే కదా ఈనాడు ముఖ్యమంత్రి పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి ఎంత ఆయకట్టుకు నీళ్లు ఇస్తరో... ఎక్కడి వరకు నీళ్లు ఇస్తరో మత్స్య సంపదను ఎలా కాపాడు తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు రెండు పంటలు సాగు చేసుకునే విధంగా సాగునీరు అందించాలని అన్నారు. రైతులకు ఏదో మేలు చేశామని గొప్పలు చెప్పుకోకుండా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదని, బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నా రని ఆయన తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగునీటి విషయంపై వెంటనే స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, రామగిరి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకేష్ రవీందర్, నాయకులు పోలు దాసరి సాయి కుమార్, జాబు సతీష్, రాచకొండ చంద్రమౌళి, ఆకుల గట్టయ్య, రాచకొండ రవి, కొండ వెంక టేష్, ఆకుల కిరణ్, తోడేటి రాజీర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, సింగం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, దండే రమేష్, పంతకాని రవి, ఆకుల తిరుపతి, పిడుగు రాజేందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబ రాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ రజినీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడు కలలో విద్యార్థులు సంబరంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ విద్యా ర్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలియపరిచారు. అంతరిం చిపోతున్న తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. వేడుకలలో పాల్గొన్న పలువురు విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. సాంప్రదాయ దుస్తులను ధరించి భోగి మంటలు చుట్టూ విద్యా సంస్థల చైర్మన్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని ప్రగతి పాఠ శాలలో విద్యా ర్థులు సంక్రాంతి పండగను పురస్క రించుకొని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ముందస్తు సంబరాల్లో భాగంగా విద్యార్థులు వేసిన ముగ్గులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి- స్వరూప దంపతులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న మన తెలుగు పండుగలు వాటికి సంబంధించిన సాంప్రదాయాలు నేటితరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాము, రవీందర్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, ఇందిరా, రజిత, అనిషా, జ్యోతి, కోమలత తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు పొంగలి వంటకం భోగిమంటల నిర్వహణ పతంగుల కోలాహలంను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ముందస్తుగా విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ శేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మారం తిరుపతికి డాక్టరేట్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అమెరికా దేశానికి చెందిన ప్రఖ్యాత విచువల్ యూనివర్సిటీ అయిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వాస్తవ్యులు మారం తిరుపతి యాదవ్‌కు డాక్ట రేట్ ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక ఎదుగు దల, మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై గత 12 సంవత్సరాల నుండి పరిశోధన, అధ్యయనం చేస్తున్న క్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూని వర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ ను శుక్రవారం తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రం నందు యూనివర్సిటీ చైర్మన్ డా. పి. మాన్యువల్, వైస్ చాన్సలర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జి డా. కె. వెంకటేశన్ గార్ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు. డాక్టరేట్ అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి మారం తిరుపతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ చేతులకు గ్లౌజులు ధరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరూ చేతులకు గ్లౌజులు ధరించాలనిఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ హెచ్.ఓ.డి జీ.వి.సత్యనారాయణ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ నందు అన్ని సెక్షన్లతోపాటు, మెయింటెనెన్స్ సెక్షన్‌లో కార్మికుల కు, మహిళా కార్మికులకు శుక్రవారం హ్యాండ్ గ్లౌజ్ లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్‌లో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడు హ్యాండ్ గ్లౌజెస్ ధరిస్తూ, రక్షణతో కూడిన పని చేయవలని కోరారు.ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ నక్క రమేష్, ఐఎన్టీయూసీ ఆర్జీ-3 సలహా దారులు జక్కుల దామోదర్ రావు, సెక్షన్ ఇన్చార్జి రఘు కుమార్, జే.ఈ అనుమల్ల శ్రీనివాస్, మీనుగు మల్లయ్య, కొలిపాక వీరస్వామి పాల్గొన్నారు.

## పెగడపల్లి జెడ్.పి.హెచ్.ఎస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ సెలవులు రేపటి నుండి ప్రార ంభం కాబోతున్నందున శుక్రవారమే విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఆవర ణలో రంగు రంగుల ముగ్గులు వేసి, పతంగులను ఎగురవేసి పాఠశాలకు సంక్రాంతి శోభను ముందుగానే తీసుకు వచ్చారు. బాలురు ఉపాధ్యాయు లతో కలిసి వివిధ వర్ణాల పతంగులను ఎగురవేశారు.హరిదాసు, గంగిరె ద్దుల వేశాధారణలు పిల్లలను విశేషంగా ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, కృష్ణమూర్తి, జయప్రకాష్ కోటిరెడ్డి, సంతోష్,కుమార్,సౌదామిని,రవీందర్, వహీదాబి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివరహా దేవాలయంలో అంగరంగ వైభవంగా ఏకాదశి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి కళ్యాణ మండపంలో శుక్రవారం పాలకదలిలో శ్రీమన్నారాయణుడు శేష చలంపై సేద తీరుతుండగా స్వామి వారిని భక్తి శ్రద్ధల తో పురోహితులు వేద మంత్రోత్సరాణాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించారు. స్వామి వారిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భ ంగా స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని, అనంతరం స్వయంబు ఆదివరాహస్వామి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు భారీగా భక్తులు ఆదివారాహ స్వామిని దర్శించుకున్నారు.

## గంజాయి నిర్మూలన ప్రతి ఒకరి బాధ్యత

**సూర్య ఓదెల**



మత్తు పదార్థాలు, గంజాయి నిర్మూ లనలో భాగంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ బాయమ్మ పల్లి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. గ్రామంలో మత్తు పదార్థాల నిర్మూలకై చేపట్టబో యే కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఆయన ప్రతి వ్యక్తి గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమంలో బాధ్యత తీసుకోవాలని అన్నారు. డయల్ 100 ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

## - ఇద్దరికి తీవ్ర గాయాలు

**సూర్య ఎండపల్లి**

పాఠశాల బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలోని వైన్స్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం మేరకు ధర్మారం మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల కు చెందిన బస్సు విద్యార్థులను ఇంటి వద్ద చేరవేసి తిరిగి వస్తున్న క్రమంలో ఎండపల్లి చౌరస్తా వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అటు పక్కనే ఉన్న వైన్స్ లోకి దూసుకెల్లడంతో ధర్మారం గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాస్ (50), తిరుపతి అనే వ్యక్తులకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు హుటాహుటిన 108 అంబులెన్స్ సహాయంతో



ఆసుపత్రికి తరలించారు. పాఠశాలకు చెందిన బస్ డ్రైవర్ చాకచక్యంగా బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది. ఘటన స్థలానికి ఆలస్యంగా చేరుకున్న పోలీసులు ఎండపల్లి మండల కేంద్రంలోని మహాలక్ష్మి వైన్స్ వద్ద చోటు చేస్తున్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడడంతో జనం గుంపులుగా చేరడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోను చేరుకోవాల్సిన పోలీసులు ఆలస్యంగా చేరుకోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పోలీసులు మాత్రం సమయానికి చేరుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

**- నిబంధనలు పాటించని మహాలక్ష్మి వైన్స్ యజమాన్యం**

వైన్స్ యజమానులు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు పాటించకపోవడంతో విక్రయదారులు రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయడం, వైన్స్ పరిసరాల్లోనే మద్యం సేవించడం ఇష్టారీతిన వాహనాలను నడపడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# వేదవ్యాస పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం చిన్నారులకు భోగి పళ్ళు పోసి మాతృమూర్తులు ఆశీర్వదించారు. పరమాన్నం వండి పిల్లలకు ప్రసాదంగా అందించారు. భోగి మంటలు వేసి చిన్నారులు ఆనందంగా పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు కచ్చితంగా





తెలియాలని అలా తెలిపే విషయంలో వేద వ్యాస హై స్కూల్ ముందుంటుందని, ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దానితో పాటు, సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని పిల్లలకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పోచంపల్లి శ్యామల, ద్వితీయ బహుమతి బెజ్జాల రాణి తోపాటు పోటీలో పాల్గొన్న దాదాపు 80 మంది మహిళలకు పాఠశాల తరపున డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య కరస్పాండెంట్ చింతల దేవమని దారుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలు తమ చేతుల మీదుగా వారి పిల్లలకు మరియు ఇతరులకు భోగి పళ్ళు పోసే అవకాశాన్ని ఇచ్చినందుకు వారు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లావణ్య, అర్చన శ్వేత శ్రీకాంత్ కావ్య శ్రీలేఖ జోష్ణ దేవి శ్రావణి కావ్య లక్ష్మి రాజేశ్వరి అశోక్ క్రాంతి బద్రి మరియు వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.




# ముక్కోటి ఏకాదశి పూజలలో ఆర్జీ-2 జీఎం దంపతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా 8 ఇంక్లైన్ కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో నిర్వహించిన పల్లకి సేవ, ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు శ్రీ జగన్నాథ ఆచార్యులు



ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-2 జనరల్ మేనేజర్ దంపతులు బండి వెంకటయ్య-వనజా ముఖ్య అతిధులుగా హాజరై పూజ కార్యక్రమములో పాల్గొన్నారు. వైకుంఠ(ఉత్తర) ద్వారం నుండి దర్శనము ఇచ్చిన శ్రీ మహావిష్ణువును దర్శించుకొని అర్చన పూజ కైకర్యాలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఏరియాలోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని జీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం ఐఈడి మురళీకృష్ణ, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆర్జీ-2 పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, జేఇ సివిల్ రాధాకృష్ణ, నాయకులు రాజిరెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, 8 ఇంక్లైన్ కాలనీలోని అశేషమైన స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

# భారత దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

భారత దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా EVS NGO'S FOUNDATION చైర్మన్ ఇరికి మహేషాధ్వర్యంలో



ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అలాగే 8వ కాలనిలో ఇద్దరు ముస్లిం ఉపాధ్యాయు రాలుకి సాలువతో సన్మానం చేసి బహుమతి అందిచి సమాజంలో ఇంకా మార్పు రావాలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాలో మొతూ కురి అవినాష్, ఆరేల్లి ప్రశాంత్, పాశం ఓదేలు రవీంద్ర ఉపాధ్యాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి

## - దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా శుక్రవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.



సెంటినరీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుద్దిల్ల శ్రీను బాబు ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, మల్యాల**

మల్యాల మండలం మ్యాడంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని శుక్రవారంముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు హరిదాసు వేషధారణతో భోగి మంటలు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు పోటీల్లో గెలుపొందిన



విద్యార్థులకు బిజెపి సీనియర్ నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ కాని, సుధారాణి, మోహన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని రాణి రుద్ర మదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాత శత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభావతి గౌరవ శ్రీపాద రావు స్మారకార్థం మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను దుద్దిల్ల శ్రీను బాబు శుక్ర వారం ప్రాంభించారు. యువత చదువుతోపాటు క్రీడల్లో నూ రాణించాలని దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. టోర్నీని కాంగ్రెస్ నాయ కులు, నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా శారీరక ధృడత్వం, మానసికోల్లాసం కలిగించే క్రీడల్లో పాల్గొనా లన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీలను విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నారాయణస్వామి నగర్‌లో



శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పర్యవేక్షణలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీలో మురుగు తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డులో పారిశుధ్యం, క్లోరినేషన్ పనులు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసన్నపల్లి ఎల్లమ్మ, తొగరి తార, కుర్ర లక్ష్మి, రేవల్ల శ్రీనివాస్, అల్క జవాన్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సూర్య-సుల్తానాబాద్**

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో



ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారంభించారు. గ్రామంలోని రైతులు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశు వైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన మందులను రైతులకు పంపిణీ చేశారు. పాల డైరీ కేంద్రానికి అత్యధిక పాలు సరఫరా చేసిన రైతులకు కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో బహుమతులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల శ్రీనివాస్, బొజ్జ మల్లయ్య, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, పాల డైరీ అధ్యక్షులు సుధాకర్ రావు, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, మీసాల తిరుపతి, శ్రీకాంత్ సత్యం, కార్గిల్ కంపెనీ ప్రతినిధులు, ఇంటాస్ కంపెనీ ప్రతినిధులు, పాల ఉత్పత్తి రైతులు పాల్గొన్నారు.

# రామగిరిలో ఇందిరమ్మ గృహాల రాండమ్ సర్వే

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరిలో ఇందిరమ్మ గృహాల రాండమ్ సర్వేను ఎంపీడీఓ బద్రి శైలజ రాణి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం రామగిరి మండలంలో వచ్చిన దరఖాస్తులు అన్నింటిని



ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీ ద్వారా యాప్‌లో క్రమబద్ధీకరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం యాప్ లో క్రమబద్ధీకరించిన దానిలో 10 శాతం రాండమ్ సర్వే నిర్వహించాలని ఆదేశించింది. రామగిరి మండలంలో పెద్దంపేటలో480, లద్నాపూర్ లో 599, చందనాపూర్ లో 295, వెంకట్రావు పల్లి లో 541, బేగంపేటలో 963, జల్లారంలో 492, రాజాపూర్ లో 340, సుందిల్లలో 945, ముత్యాలలో 382, రత్నాపూర్ లో 734,నాగ పెల్లిలో 572, ఆదివారం పేటలో 428, లోక కేసారంలో 169, పన్నూరులో 612, బుధవారం పేటలో 353, నవాబ్ పేట్ లో 243, కలవచర్ల లో 1282 మందిని కలుపుకొని మొత్తం రామగిరి మండలం లో 9430 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 6492 దరఖాస్తులు ఇందిరమ్మ గృహాల యాప్ లో పొందుపరిచారు. వీటిలో 10 శాతం ఆయా గ్రామాలకు వెళ్లి ఎంపీడీఓ శైలజ రాణి పరిశీలిస్తున్నారు.

# కష్టపడ్డోళ్లకు అవకాశాలు కల్పిస్తా - నమ్ముకున్నోళ్లకు వెన్నంటి ఉంటా

## - కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఉద్బోధ

**సూర్య తిమ్మాపూర్**



కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశాలు కల్పిస్తానని మానకొండూ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లోని సాయిరాం గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ మానకొండూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం అప్పటి అధికార పార్టీ ఆగడాలు, దాడులు, నిర్బంధాలను తట్టుకొని పని చేసిన నాయకులు, కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు. గత ఎన్నికల్లో కష్టపడ్డోళ్లకు, నమ్ముకొని నమ్మకంగా ఉన్నోళ్ల వెన్నంటి ఉంటానన్నారు. అలాంటి వారికే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొత్తగా పార్టీలో చేరిన వారు కూడా తన గెలుపు కోసం శ్రమించారన్నారు. పార్టీలో అందరూ సమావమేనని, కొత్త, పాత తారతమ్యాలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు. అందరూ కలిసి మెలిసి పని చేసినప్పుడు పార్టీ మరింత పటిష్టమవుతుందని ఆయన ఉద్బోదించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలోనే అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, ఆరు గ్యారెంటీల్లో అమలైన పథకాలను, సంక్రాంతి నుంచి అమలు కానున్న పథకాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గాని, సంక్షేమ పథకాల గురించి కాని ప్రజలకు చెప్పుకోకపోవడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాలతోపాటు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రగతి పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీశ్రేణులదేనని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ ఉన్న పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మామిడి అనిల్, బుడిగె కొండయ్య, పోలు రమేశ్,పోలు రాము, ఎస్.కొండల్ రావు, నోముల అనిల్, కొత్త తిరుపతిరెడ్డి, బండారి రమేశ్, రెడ్డిగాని రాజు, బుదారపు శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కొత్త రాజిరెడ్డి, కాల్వ మల్లయ్య, టి.రమేశ్, అట్ల అనిల్ కుమార్, కర్ర మణికంఠ, గొట్టెముక్కుల సంపత్, ఎండీ హసన్, తాజుద్దీన్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో రోల్ మాడల్‌గా ఉంటా

## - ఉత్తర తెలంగాణను ఎడ్యూకేషన్ హాబ్‌గా తీర్చి దిద్దుతా
## - గోపాల్ రావు పేట్ ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**



రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రామడుగు మండలం గోపాల్ రావు పేట్‌లో పట్టబడులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంకు విచ్చేసిన నరేందర్ రెడ్డికి 500 మంది స్థానిక యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ షానగర్ నుండి పెగడపల్లి, బూరుగుపల్లి మీదుగా గోపాల్ రావు పేటకు చేరకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఉపాధి లేక ఇతర దేశాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లోకి వచ్చి యువతకు రోల్ మాడల్‌గా ఉంటానని వెల్లడించారు. నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని బలోపేతం చేస్తానని అన్నారు. లైబ్రరీలన్నింటిని సెంట్రల్ లైబ్రరీ మార్చుతూ 24/7 వైఫై సౌకర్యం నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని వెల్లడించారు. నిరుద్యోగ యువతను మోసం చేసేందుకు పారాచుట్ లీడర్లు వస్తున్నారని వారి పట్ల అప్రవృత్తంగా ఉండాలని అన్నారు. ఉత్తర తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి స్టేడియంను నిర్మిస్తానని పేర్కొన్నారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. పార్ట్ టైం, గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గోపాల్ రావు పేట పరిధిలోని తన మిత్రులు శ్రేయోభిలాషులు తాము ఓటు వేయడంతో పాటు ఒక్కొక్కరు మరో 10 ఓట్లు వేయించి తన గెలుపులో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆల్ఫోర్స్‌లో ఆకట్టుకున్న సంక్రాంతి వేషధారణలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన సంక్రాంతి పర్వదిన వేడుకల సందర్భంగా పిల్లలు ధరించిన వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతా ల్లో జరిగే సంక్రాంతి పండుగ వేడుకలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో గుడిసెలు, ముగ్గులు, హరిదాసు వేషధారణలు, గొబ్బెమ్మలు లాంటి తదితరమైన ఏర్పాటు చేశారు. పిల్లలతో సంక్రాంతి వేషధారణలు వేయించి గ్రామీణ ప్రాంత పండుగ వాతావరణం వచ్చే విధంగా రూపొందించారు. సంక్రాంతి పండుగ విశిష్టత గురించి ప్రిన్సిపల్ సంగీత, ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. సంక్రాంతి పండుగ ప్రత్యేకమైన పిండి వంటలను ప్రదర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ సబ్ స్టేషన్‌లో పరిధిలో మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా ఈనెల 11వ తేదీ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హుజురాబాద్ టౌన్ ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 1 గంట నుండి 2:30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడును. దీనివల్ల హుజురాబాద్ పట్టణం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## చొప్పదండి గర్ల్స్ హై స్కూల్‌కు ఫ్యాన్‌లు బహుకరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాల విదార్థులకు ఎండవేడికి విద్యార్థులకు ఉక్కపోత నుండి ఉపశమనం కోసం చొప్పదండి పట్టణానికి చెందిన "గుర్రం చిన్న ఎల్లారెడ్డి"ట్రస్ట్ సంబం ధించిన సత్య, గుర్రం భూమారెడ్డి–నీరజ, మనుమలు, మనవరాళ్ళు కలిసి పదివేల రూపాయల వియిన గల (6) సీలింగ్ ఫ్లాక్ లను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ– భూమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లి–దంతులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు జె.శ్రీనివాస్, పాఠశాల ఉపాధాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామ శివారులో గల సబ్ స్టేషన్ సమీపంలో శుక్రవారం పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ తోట తిరు పతి ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై దాడి చేసి రూ.15,600ల నగదుతో పాటు పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాంనగర్‌లోని శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దివ్య క్షేత్రంలో జరిగిన పల్లకీ సేవలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మికతలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి పర్వదినం మన సంప్రదాయాన్ని, ధార్మికతను ప్రపంచానికి తెలియజేసే అద్భుత సందర్భమని చెప్పారు. భక్తులతో కూడిన వేడుకలు భక్తి భరితంగా జరిగాయి. స్వామివారి ఆశీర్వాదం అందుకోవడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న యువకులపై కేసు నమోదు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామ శివారులో వాహనాల తనిఖీలో గంజాయి కలిగిన ముగ్గురు యువకులు పట్టుబడ్డారు. నోముల వివేక్ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం, నిమ్మకంటి శివ చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామం, కాట గణేష్ జంగపల్లి గ్రామం గన్నేరువరం మండలంల నుండి 100 గ్రాములు గంజాయి తీసుకెళ్తుండగా, రెండు బైకులు, మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసామని పోలీసులు తెలిపారు.

## వైకుంఠ ఏక్యాధశి భక్తులతో కిటకిటలాడిన దుర్గాభవానీ ఆలయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వైకుంఠ ఏక్యాధశి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో పరివార సమేత దుర్గాభవానీ అమ్మవారు ఉత్తర ద్వారంలో కొలువై భక్తులకు ధర్శనమించారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించి, అమ్మవారికి విశేషాలంకరణ చేసి విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, కార్పోరేటర్ వంగళ పవన్ శ్రీదేవి. ఆలయ కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, భక్తులు పాల్గోన్నారు.

## ముక్కోటి ఏకాదశికి వెంకటేశ్వర దేవాలయంలో పోటెత్తిన భక్తులు

**సూర్య గంగాధర**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామం వెంకటేశ్వర దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉత్తర ద్వారం దర్శనం సందర్భంగా ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు తదుపరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు స్వామివారి దర్శనం చేయించారు.

## నిత్యాన్నదానంలో పాల్గొన్న ఏసీపి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జమ్మికుంట శివాలయంలో గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ జమ్మికుంట సిఐ వరగంటి రవి పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు. అనంతరం అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పేద ప్రజల ఆకలి తీర్చుతో నిత్యాన్నదానంతో సామాజిక సేవ చేస్తున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులను ఎసివి, సీఐలు అభినందించారు.

## వేదం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక రామ్ నగర్‌లోని వేదం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు ముగ్గులతో పాఠశాల ఆవరణ రంగుల హరివిల్లుగా తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో గెలిచిన విద్యార్థిలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేటీఆర్.....మీరేమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా?

**- కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే**

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"కేసీఆర్ కొడుకేమైనా దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడా? ఆయన జైలుకు వెళితే బీఆర్ఎస్ నాయకులు గొడవ చేయడానికి? కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనంగా విడుదల చేయాల్సిన అవసరమేమ ుంది? పైగా సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసిగాడు అని తిడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?"అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఈ ఫార్ములా రేస్ స్కాంలో మాజీమంత్రి కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరుపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ తిడుతున్నా సీఎం పట్టించుకోకుండా విచా రణ పేరుతో అరెస్ట్ చేయకుండా జాప్యం చేస్తున్నారంటే తనకు అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానమొస్తుందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన స్కాంలు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను ఎండగట్టడంతో పాటు కేసీఆర్ కుటుంబ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ ఒక్కటేనా? అనే



అనుమానం వస్తోంది. సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టి నాయుడు, సన్నాసి అని తిడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వీళ్ల మధ్య ఏమైనా లోపాయికారీ ఒప్పందం జరిగిందా? ఈ పార్ములా సహా అనేక అవినీతి ఆరోపణలున్నా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? పైగా అడ్డగోలుగా మాట్లాడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పైగా అరెస్ట్ చేస్తే బీఆర్ఎస్ నేతలు గొడవ చేయాలనుక ంటున్నారు. నేనడుగుతున్నా... కేటీఆర్ ఏమైనా దేశం కోసం కొట్లాడిన స్వాతంత్ర్య సమర యోధుడదా? ప్రజా సమస్యలపై పోరాడినోడా? కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డోడు. కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు నిధులు విడుదల చేయడానికి అంత ఆత్రం ఎందుకు? ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఎట్లా రిలీజ్ చేసిండు? తప్పు చేసి కప్పి పుచ్చుకోవడానికి రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతున్నరు? నీకు దమ్ముంటే 700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పు. ఆ లాభం వచ్చిన సొమ్ము యాడ ఉందో ప్రజల ముందుంచు. నేను అడుగుతున్నా... ఈఫార్ములా కేసులో కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు చెల్లించాల్సిన అవసరం ఏముంది? ఫీజు రీయంబర్స్ రాక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతుంటే ఈఫార్ములాపై చూపిన ఆత్రం విద్యార్థులపై ఎందుకు చూపలేదు? ఆరోగ్యశ్రీ నిధుల విడుదలపై ఎందుకు చూపడం లేదు?కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే. ఎందుకంటే బామ్మర్ది ఫాంహౌజ్ కేసులో డ్రగ్స్ తో దొరికినా హడావుడి చేసి చివరకు లొట్టపీసు వ్యవహారం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, కాళేశ్వరం, ధరణి భూముల వ్యవహారంపైనా హడావుడి చేసి చివరకు లొట్టపీసు వ్యవహారం చేశారు. ఎందుకంటే కేసీఆర్ కాంగ్రెస్ నుండి వచ్చినోడే. కాంగ్రెస్ కథలన్నీ తెలుసు. ఏదైమైనా స్కాం తెరమీదకు రాంగనే ఢిల్లీకి పోయి కప్పం కట్టి వస్తున్నడు. ఆ కేసులన్నీ లొట్టపీసు వ్యవహారంగా మారుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే... ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతాం. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ కుటుంబ బండారాన్ని పూర్తిగా ప్రజల ముందుంచి తీరుతాం. ఈ విషయంలో రాజీలేని పోరాటం చేస్తుంది అని అన్నారు. తిరుమల ఘటన దురదృష్టకరం. మనసును తీవ్రంగా కలిచి వేసింది. ఘటన కారణాలపై విచారణ జరుగుతోంది. బాధ్యులపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

**- పోలీసు శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ - క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పోలీసు శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు దారులు,బాధితుల పట్ల పోలీసు సిబ్బంది ప్రవర్తించే తీరుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం రాష్ట్ర డిజిపి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించగా, ఆయా జిల్లాల పరిధిలో జిల్లా ఎస్పీలు క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందం ర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీసుల ప్రవర్తన పై



ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించడం కోసం రాష్ట్ర స్థాయిలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్, పాస్పోర్ట్ ధృవీకరణ తదితర పనుల కోసం పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతిస్పందన, ప్రవర్తనపై ప్రజలు ,బాదితులు తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని ఆయన వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు సబ్ డివిజన్ కార్యాలయల్లో, సర్కిల్ కార్యాలయల్లో,అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే విధంగా క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని ఎస్పీ సూచిం చారు. ప్రజల ఫీడ్బ్యాక్ తో పోలీసు శాఖ పనితీరు మరింత మెరుగుపరుచుకునే దిశగా కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రజలు ఈ టి ఆర్ కోడ్ ను తమ మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేయగానే పోలీసు శాఖ వెబ్సైట్కు అనుసంధానం అవుతారని అక్కడ తమ సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చని ఎస్పీ వివరించారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి.**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విష్ణు నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం



నుండే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పరమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించుకుంటే జన్మజన్మలో పాపాలు పోతాయని భక్తుల అపార నమ్మకం. ఈరోజు మూడు కోట్ల దేవుళ్ళతో శ్రీమన్నారాయ ణుడు భూమి మీదకు వస్తాడని అనాదిగా భక్తులు విశ్వసిస్తు ంటారు. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.







# రాజన్నకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయ అధికారులు ఈవో వినోద్ రెడ్డి, అర్చకులు స్వాగ తం పలికారు. స్వామివారి దర్శనానంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద పండితులు ఆశీర్వదించగా స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

# భారికెట్లు తొలగించిన ఎస్సై

**సూర్య కొడిమ్యాల**



సూర్య ఎఫెక్ట్



కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలంటే 25 మెట్లు ఎక్కాల్సిందే

- రోడ్డు మూసివేయడంతో అవస్థలు పడుతున్న వృద్ధులు వికలాంగులు

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ గుట్ట పై ప్రాంతంలో ఉండడంతో వికలాంగులకు, వృద్ధులకు కష్టంగా మారింది. ఫిర్యాదు చేయాలంటే 25 మెట్లు ఎక్కి స్టేషన్ పైకి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది రోజుల క్రితం వరకు రోడ్డు మార్గం ద్వారా వాహనాలు పైకి వెళ్లినా ఈ మధ్య గత 15 రోజుల క్రితం బారికెట్లు అడ్డంగా పెట్టి స్థానిక ఎస్ఐ, పోలీసులు రోడ్డు మూసి వేయడంతో మెట్లు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు రోజుల క్రితం ఓ వికలాంగుడు నడవలేని స్థితిలో మెట్లు ఎక్కి స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేశాడు. బారికెట్లు తొలగించి పోలీస్ స్టేషన్ పైకి వాహనాలను అనుమతించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు చేయాలంటే 25 మెట్లు ఎక్కాల్సిందే రోడ్డు మూసివే యడంతో అవస్థలు పడుతున్న వృద్ధులు, వికలాంగులు అనే శీర్షిక శుక్రవారం సూర్య దిన పత్రిక లో ప్రధాన శీర్షిక గా ప్రచురణ కావడం జరిగింది. దీని కి వెంటనే స్పందించిన కొడిమ్యాల ఎస్సై సందీప్ వీరి సిబ్బంది భారికెట్లు తొలగించారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని పోలీస్ స్టేషన్ గుట్ట పై ప్రాంతంలో ఉండటంతో వికలాంగులకు, వృద్ధులకు కష్టంగా మారింది. గతంలో రోడ్డు మార్గం ద్వారా వాహనాలు పైకి వెళ్లేవి దీంతో వృద్ధులు వికలాంగులు వాహనాల ద్వారా పైకి వెళ్లి పోలీస్ స్టేసన్ లో ఉన్న అధికారులను కలిసి తమ సమస్యలను వివరించి ఫిర్యాధు చేసేవారు. ఈ మధ్య 15 రోజుల క్రితం భారికెట్లు అడ్డంగా పెట్టి స్థానిక ఎస్సై పోలీసులు రోడ్డు మూసివేయడం తో మెట్లు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు రోజుల క్రితం ఓ వికలాంగుడు నడవలేని స్థితిలో మెట్లు ఎక్కి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాధు చేశాడు. ఈ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి సూర్య దిన పత్రిక లో శుక్రవారం ప్రధాన శీర్షిక గా ప్రచురణ కావడం జరిగింది. దీంతో వెంటనే స్పందించిన ఎస్సై సందీప్ వీరి సిబ్బంది భారికెట్లు తొలగిం చారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ ను వివరణ కోరగా కొంత మేర తాత్కాలిక పనులు చెపిస్తున్నం వైర్లు కిందికి ఉండటం తో కొంత మేర వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది అని కొన్ని రోజులు పనులు పూర్తి అయ్యేంత వరకు మాత్రమే భారికెట్లు ఏర్పాటు చేశామని భారికెట్లు తొలగించామని పోలీస్ స్టేషన్ కు వికలాంగులు, వృద్దులు వారి సమస్యల పై వచ్చె వారిని కుర్చీలో కూర్చోపెట్టి ఓపిక తో మొదట వారి సమస్యను పూర్తిగా విని ఫిర్యాధు తీసుకుంటున్నాం అని ఎస్సై సందీప్ తెలిపారు.

# పండుగ పూట విషాదం....

**-ద్విచక్ర వాహనం,బోలోరో ఢీకొని ఇద్దరు మృతి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పండుగ పూట రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ద్వి చక్ర వాహనం పై పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అనవేని అభినవ్, కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన చుంచు రాజ్ కుమార్ కు మంథని నుండి పెద్దపల్లి వైపు వస్తున్నారు. మంథని వైపు విద్యుత్ శాఖకు చెందిన బోలోరో వెళ్తుండగా రంగాపూర్ వద్ద రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒక్కరు అక్కడికక్కడే మృతి చెందగా , తీవ్ర గాయాలతో అంబులెన్స్ లో ఒకరిని ఆసుపత్రికి తరలించగా వైద్యం అందిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలానికి బసంత్ నగర్ ఎస్సై స్వామి చేరుకొని ప్రమాదం తీరు పై అరా తీశారు. మృత దేహం ను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా ప్రమాదం పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విశ్వశాంతిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరు సాంప్రదాయ దుస్తులను ధరించి,చూపరులను ఆకట్టుకున్నారు.విద్యార్థులందరూ గాలిపటాలను ఎగురవేస్తూ ఎంతో ఆనందించారు.అలాగే పాఠశాలలో నిర్వహించిన రంగవల్లి పోటీలలో విజేతలందరికీ పాఠశాల యాజమాన్యం బహుమతుల్ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి



. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారనీ,ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు అని పండగ యొక్క విశిష్టత విద్యార్థులకు తెలియజేశారు.ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటార నీ, సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారనీ,ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంటల తో,రెండవ రోజు పొంగలి,పిండివంటలతో,పితృ దేవతల,దేవుళ్ళ పూజలతో,మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, ,విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ షారూ,శృతి, ఇందూజ, సంజన, రజిత,శ్రీజ,మమత ,మాధవి ,స్రవంతి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు

**సూర్య,రాయికల్**



చైనా మాంజా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ అన్నారు.చైనా మాంజా వల్ల పక్షులకు, మాన వులకు ప్రమాదం ఉందని,వాటిని నిషేధించడం జరిగిందని,దీని కారణంగా పలు షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, సంధ్య,కవిత, చంద్రశేఖర్ పాల్గొన్నారు



## వాణినికేతన్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య,ఇల్లంతకుంట**

మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే నూతన క్రాంతి అని, మూడు రోజులపాటు జరుపుకునే పండుగ అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం ఇళ్లకు చేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు రంగవల్లులు వేసి జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, కళ్యాణి, రేఖ, లావణ్య, సునంద, ఉష, రేణుక, జలజ, మౌనిక, స్వాతి, శాంత, పద్మ, షమీమా, మహాలక్ష్మి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తక్షిల స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల తక్షిల స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకట్టుకునే విధంగా వినూత్న రీతిలో పల్లె వేషధారణ లతో చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులంతా కలిసి గాలిపటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల యాజమాన్యం ఈ వేడుకల ఏర్పాట్లు పర్యవేక్షించి చిన్నారులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి**

**సూర్య - కథలాపూర్**



ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి అన్నారు. బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి రైతు వ్యతి రేక విధానాలు అవలంభిస్తోందని దుయ్యబట్టారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ:15 వేలు ఎకరాకు ఇస్తామని చెప్పి ఇపుడు ఎకరాకు రూ: 12వేలు ఇస్తామని అవి కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. వెంటనే రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు, రైతులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంను కలిగిస్తాయి

**- మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి**

**సూర్య - కథలాపూర్**



క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక,శారీరక ఉల్లాసంను కలిగిస్తాయని మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి అన్నారు. మండలంలోని ఊటుపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ - నిజామా బాద్ జిల్లా స్థాయి ఆహ్వానిత స్మారక వాలీబాల్ టోర్నమెంటు పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. యువకులు అటు చదువు ఇటు ఆటలలో రాణించాలని,గెలుపు, ఓటములు సహజమని ఆటలను క్రీడ స్ఫూర్తితో ఆడాలని సూచించారు. జీవితంలో పైకి రావాలంటే అది మీ చేతుల్లోనే ఉందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య,గ్రామ మాజీ సర్పంచ్ గజ్జెల స్వామి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎ జి బి గణేష్, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, బద్దం మహేందర్ రెడ్డి , ముదాం ప్రవీణ్, క్రీడాకారులు , గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని నేడు శనివారం గుల్లకోట,పాత గూడూరు సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా సబ్ స్టేషన్ మరమ్మతులు చేయడానికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు.విధ్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు విధ్యుత్ అంతరాయానికి సహకరించాలని, ఏ ఈ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి

**- ఆలయాలలో వెంకటేశ్వర స్వామి పల్లకీ సేవలు**

**- ఉత్తర ద్వారం ద్వార భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామి వారు**

**సూర్య మెట్‌పల్లి:-**



డివిజన్ వ్యాప్తంగా ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలతో పాటు పలు దేవాల యాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణతో దేవాలయాలు మారుమోగాయి. దీంతో ఆ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి కనిపించింది. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు స్వామి వారి పల్లకీ సేవలు, ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు.

## బండపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.డిసెంబర్ 16వ తేదీ నుండి ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. బుధవారం 26 పాశరవం నిర్వహించారు. ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యులు ఆధ్వర్యంలో ప్రతిరోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు. ధనుర్మాస ఉత్సవాల భాగంగా ప్రతిరోజు వేకువ జామునే భక్తులు ఆలయానికి చేరు కొని పూజలు చేస్తున్నారు.మహిళలు మంగళహారతులతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈనెల 12వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీకాంతాచారి తెలిపారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## భక్తులకు పాల వితరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు కొత్తపల్లి శ్రీనివాస్ మమత దంపతులు ఉచితంగా పాల వితరణ చేపట్టారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే వేడుకలకు వచ్చే భక్తులకు ఉచితంగా పాల పంపిణీ కొత్తపల్లి శ్రీనివాస్ దంపతులు శ్రీకారం చుట్టారు.ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వచ్చిన భక్తులందరికీ వేడివేడి పాలు అందిస్తూ భక్తిని చాటుకున్నారు.ఇట్టి పాల వితరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్,నాగుల సత్యనారాయణ గౌడ్,గడ్డం నరసయ్య,చొప్పదండి ప్రకాష్,చేపూరు బుచ్చయ్య, అల్లాడి శ్రీనివాస్,కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం నూతన ఏకగ్రీవం ఎన్నిక

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాణాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బద్దం భాస్కర్ రెడ్డి, సెక్రటరీ బద్దం తిరుమల్ రెడ్డి,క్యాషియర్ బద్దం అనంతరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలి

**- సిరిసిల్ల రూరల్ సిఐ. మొగిలి**

**సూర్య ఇల్లంతకుంట**

రోజు రోజుకి పెరిగిపోతున్న సైబర్ నేరాలపై,ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు, యువకులు అప్రమత్తంగా వుండాలని సిరిసిల్ల రూరల్ సిఐ. మొగిలి అన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన మేరకు శుక్రవారం మండలం లోని వంతడుపుల గ్రామంలో మీ కోసం-ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరై సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు,గంజాయి, ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి వుండాలని అన్నారు.గ్రామాల్లో ఏదేని సమస్య, సంఘటనలు జరిగే ప్రమాదం లో వున్నప్పుడు 100 డయల్ కు కాల్ చేయాలని కోరారు.మూఢ నమ్మకాలను నమ్మవద్దన్నారు.వి పి ఓ అనిల్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# స్టడీ హబ్‌గా రామగుండంని తీర్చిదిద్దుతా

## - శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ - గాలిపటాలు ఎగురవేసి సందడి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకర్

**సూర్య-గోదావరిఖని**

ఒక విద్యార్థి సౌకర్యవంతమైన విద్యను నేర్చుకునేందుకు అవసరమైన అన్ని అంశాలు కలిగి ఉండే స్టడీ హబ్ ను రామగుండం ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తారని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్ ఠాగూర్ పిల్లలతో ఆట-పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 2.5 కోట్ల వ్యయంతో జెడ్పీ హై స్కూల్ భవనాన్ని అన్ని హంగులతో నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. గతంలో ఈ స్కూల్లో





చదివిన విద్యార్థులు ప్రస్తుతం గొప్ప గొప్ప స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే విద్యార్థులకు అన్ని రకాల విద్యా అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు ఇతర అదనపు కోర్సులకు సంబంధించిన కళాశాలలను రామగుండం ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయం చేసే రైతులకు, రైతు కూలీలకు రాజ్ ఠాగూర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా తో పాటు ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాలకుర్తి మండలం ఈసాలతక్కల్లపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబురాలను పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు వేసిన ముగ్గులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన భోగి మంటలు, ముగ్గులు (రంగోళి), పతంగిలు, నృత్య ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ జ్యోతిష్యశాస్త్రం, తెలుగు పంచాంగం ప్రకారం సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి సంచారం చేసిన సమయంలోనే మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి పండుగ వచ్చింది. సంక్రాంతి పండుగ రోజున గంగిరెద్దుల ఆటలు, తొలుబొమ్మలాటలు, గాలిపటాల సందడి, హరిదాసుల కీర్తనలు, బసవన్న చిందులు, బోగి మంటలు, కోడిపందాలతో, రంగు రంగుల ముగ్గులతో ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుకునే తెలుగువారి పండుగ. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు దాన ధర్మాలు చేయాలి. ఈ దానధర్మాలకు ఇంటి ముందు వేసే ముగ్గులకు ఉన్న సంబందాన్ని తెలిపారు. ఇట్టి ముగ్గులు (రంగోళి) పోటీలలో గెలుపొందిన విధ్యార్థులను పారమిత వరల్డ్ స్కూల్ డైరెక్టర్ వి.యు.ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ అభినందించారు. అదే విధంగా గెలుపొందిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ మిత్రులకు, శ్రేయోభిలాషులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీలో సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారులు భగవద్గీత శ్లోకాలను చాలా చక్కగా ఆలపించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో చూపరులను ఆకట్టుకోగా, వేదికను సంక్రాంతి పండగకు అనుగుణంగా భోగి మంటలు, ఎడ్ల బండి, భోగి పండ్లు, చెరకు గడలతో పండగ, ముగ్గులతో వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్లుగా కనిపించేలా చేయగా, డూ డూ బసవన్నలు, గాలి పటాలు ఎంతో ఆకటుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంతి పర్వదినం గురించి వివరించారు. విద్యార్థులు పండగ విశిష్టతను తెలియచేసేలా నృత్య గీతాలతో అలరింపచేసారు. విద్యార్థులు పాఠశాల ముందు తమలోని సృజనాత్మకతను జోడిస్తూ వేసిన రంగవల్లులు ఎంతో ఆకర్షణీయంగా నిలవగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొని తమలోని సృజనాత్మకతను వెల్లివిరిసేలా పోటీ పడ్డారు. పాఠశాల ఛైర్మన్ బి.రమణ రావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో పాల్గొని పండగ వాతావరణాన్ని తలపించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేశారు. విద్యార్థులకు మన పండగలు, విశిష్టత, ఆచార సాంప్రదాయాల పట్ల అవగాహన కలుగుతుందని, ముగ్గులు వేయడం ద్వారా వారిలోని సృజనాత్మక శక్తి వెలికి తీయవచ్చని తెలియచేశారు. ప్రతీ పండగ విశిష్టతను, భారతీయతను ఎప్పటికప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేయాలని వివరించారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ నగరంలోని 11వ డివిజన్‌లోని కట్టరాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల అర్చన-క్రాంతి కుమార్ అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాలలోని చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని కొందరు చిన్నారులు హరిదాసులు, రైతుల వేషధారణలతో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి బొమ్మల కొలువు కార్యక్రమమును అందరూ ఎంతో ఆసక్తిగా తిలకించారు. సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా వేసిన ముగ్గులు, పిల్లలు తయారు చేసిన ఎడ్లబండ్లు, పల్లె వాతావరణం కనబడేలా పాఠశాలను ముస్తాబు చేయడం చూపరులను ఆకట్టుకుంది. ఆ తర్వాత సంక్రాంతి పండుగ అనేది రైతులకు ఎంత ముఖ్యమైన పండుగ అనే విషయం, ఈ పండుగ రోజున పాలను పొంగించడం, పొంగిలిని ఎందుకు తయారు చేయడం వంటి విషయాలను విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ వివరించారు. చివరగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు ఏర్పాటు చేసి, బాలబాలికలు అందరితో పతంగులు ఎగర వేయించి కార్యక్రమాన్ని ముగించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్వీజేసిలో ముంధస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎస్వీజేసి బాలికల కలశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ధీనిలో భాగంగా బాలికలు ఆట పాటలతో సందడి చేశారు. ముందుగా కలాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్రెడ్డిగార్లు



భోగిమంటలు వెలిగించి సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి విద్యార్థులకి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేసారు వివిధ రంగవల్లులథో కలశాల ప్రాంగణం అంధరిని ఆకట్టుకుంది పండుగ సందర్భంగా యజమాన్యం తల్లిదండ్రు లకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు.

## శిశుమందిర్ హైస్కూల్లో మహాభారత పద్య సుమార్చన

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్ లోని శిశుమందిర్ హైస్కూల్లో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారి 31వ ఆరాధనోత్సవమును పురస్కరించుకొని కంచి కామ కోటి పిఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారిచే సంక ల్పింపబడిన శ్రీ మదాంధ్ర మహా భారత సహస్రాబ్ది వేడుకలలో భాగంగా నిర్వహించిన మహాభారత పద్య సుమార్చన కోల అన్నారెడ్డి జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు. గణపతి ప్రార్థన అనంతరం 108 పద్యాల పఠనం జరిగింది. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, కంచి వారి ప్రసాదం, కుంకుమ అందచేయనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్య క్షులు బల్మూరి కరుణాకర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## ఓపన్ జిమ్‌ను ప్రారంభించిన పురుమల్ల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలం, ఇరుకుల్ల గ్రామంలో, గ్రామశాఖ అధ్యక్షులు కాశిపాక రాకేష్ ఆధ్వర్యంలో SDF నిధులతో ఏర్పాటు చేసిన ఓపన్ జిమ్ ను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురు మల్ల శ్రీనివాస్ ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, తాజా మాజీ ఉప సర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్, కూర నరేష్ రెడ్డి, జువ్వాడి మారుతి రావు, కాశిపాక రమేష్, వెంకటేష్, వివిధ గ్రామా ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సాధనా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని సాధనా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంక్రాంతి పండుగను ఆత్మీయత, ఆనందం, సాంప్రదాయ తీరుతో ఘనంగా జరుపుకుంది. ఈ ఉత్సవాలు మన సంప్రదాయ సంపదను ప్రతిబిం బిస్తూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల మధ్య ఉత్సాహపూరిత కార్యక్రమాలతో కళకళలాడాయి. సంబరాలు భోగి పళ్ళుకార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. భోగి మంట కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు పాల్గొన్న రంగోలీ పోటీ ఉత్సవానికి మరింత అందాన్ని చేకూర్చింది. విద్యార్థులు గాలిపటాల అలంకరణ వంటి కార్యక్రమాలలో పాల్గొని తమ కళాత్మకతను బయటపెట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ రావు సందర్శించి సంక్రాంతి ప్రాముఖ్యత గురించి అందరికీ తెలియజేశారు. కృతజ్ఞత, పునరుద్ధరణ, సంప్రదాయాలకు విలువ ఇవ్వాలని ప్రోత్సహించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ వి.కుమార్ స్వామి, ప్రైమరీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తదితరుల సమక్షంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు ఎంతో విజయవంతంగా ముగిశాయి.

## ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం విజయానికి తొలి మెట్టు

**సూర్య కరీంనగర్ టౌన్**



హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని గంజ్ హై స్కూల్‌లో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని "వివేకానందుడి జీవితం నేటి యువతకు ఆదర్శం "అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన 8 మంది విద్యార్థులకు డిక్షనరీ లు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వివేకానందుడి పుస్తకం "యువత మేలుకో" అనే ప్రత్యేక సంచికను బహుమతి గా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, ప్రవీణ్ కుమార్, సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి, వేణు గోపాల్ శర్మ, హిమసాయి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## - ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్

**సూర్య ధర్మపురి**



రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనేనని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని అన్నారు. మిలర్లతో కుమ్మక్కై వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది బీఆర్ఎస్ హయంలోని పాలకులు కాదా అని ప్రశ్నించారు. రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేవా అని అన్నారు. మా నాయకుడు లక్ష్మణ్ కుమార్ రైతుల పక్షపాతి కాబట్టే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నీరు విడుదల చేయాలని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులకు నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగులకు డిసిగ్నేషన్ పోస్టుల కేటాయింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ2 ఏరియాలోని జీఎం ఆఫీస్, ఓసిపి3 స్టోర్స్, సిహెచ్పిపీ, మేనేజర్ కార్యాలయం, ప్రాజెక్ట్ అధికారి కార్యాలయ విభాగాలలో పనిచేస్తు న్న మహిళా బదిలీ వర్కర్లు / జనరల్ మజ్దూర్‌లకు శుక్రవారం వివి ధ ప్రాంతాలలో పోస్టింగులు కేటా యించారు. సర్ఫేస్‌లో గల 16 డిసిగ్నేషన్ లలో మహిళా ఉద్యోగాలకు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు కమిటీ కన్వీ నర్/ఎస్ ఓ టు జీఎం ఏం.రాముడు ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియాలో ఉన్న ఖాళీలననుసరించి సీనియారిటీ పద్ధతిలో మహిళా ఉద్యోగాలకు డిసిగ్నేషన్ పోస్టులను కేటాయించారు. ఈ పోస్టుల కేటాయిపుకు 40 మంది మహిళా ఉద్యోగులు హాజరైనారు. మహిళ బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లు ఎంచు కున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంభం దిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందన్నారు. చేస్తున్న పనిలో నైపు ణ్యతను పెంపొందిచుకుంటూ నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల ని కమిటీ కన్వీనర్ / ఎస్ ఓ టు జీఎం ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు డీజిఏం ఐఈడి మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సంక్షేమాధికారులు రాజు, అజీజ్ మరియు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ కేసులకు భయపడేది లేదు

**- మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు బాపు రెడ్డి**

**సూర్య-కథలాపూర్**



ఎన్ని అక్రమ కేసులు, కక్ష్య సాధింపు చర్యలకు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ భయపడేది లేదని మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపురెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేటీఆర్ మీద పెట్టిన కేసులు అక్రమమి ఖండించారు. హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాడానికి ఫార్ములా ఈ కార్ రేస్ తీసుకవచ్చాడని పేర్కొన్నారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్య తోనే ఈ కేసులు రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందని ఆరోపించారు. ఎన్ని కేసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన మమ్మల్ని బలహీన పరచవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేదాక ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, పురుకుటపు గంగా రెడ్డి, సూర్నేని వినోద్ రావు, బద్దం మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన ఎం. పరమేశ్వర్ తండ్రి రాజయ్య అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 2,50,000 మంజూరు అయ్యాయి. ఈ చెక్కును ప్రణవ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేయగా హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

### ఊషన్నపల్లి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఉదయాన్నే పిల్లలు ప్రత్యేకమైన దుస్తుల్లో అందంగా ముస్తాబై పాఠశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఉపాధ్యాయులు పిల్లలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపుగా రెండు గంటల పాటు పిల్లలు రకరకాల రంగు రంగుల రంగులు వేశారు. అనంతరం పతంగులు ఎగరవేశారు. సంక్రాంతి పండుగ ఉత్సవాలను ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. రేపటి నుంచి పాఠశాలకు సెలవు కావడంతో పిల్లలు ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. పాఠశాలలో పిల్లల కోసం పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బండారు స్రవంతి, పిల్లలు పలువురు పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**సూర్య మెట్‌పల్లి**



పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి 13 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 65 వేల ఐదు వందల రూపాయల నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున మండలంలోని కోనరావ్ పేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్సై కిరణ్ కుమార్ తో కలిసి రెండు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించగా అటవీ ప్రాంతంలో పక్క స్థావరం ఏర్పాటు చేసుకొని పేకాట ఆడుతున్న కోరుట్ల పట్టణానికి చెందిన తోడేటి చంద్రశేఖర్, పెద్ద బోయిన శ్రీనివాస్, ఎండి రఫీ ఉద్దీన్,మోహన్ రావు పేటకు చెందిన కల్లెడ లక్ష్మీ నరసయ్య, కథలాపూర్ మండలంకు చెందిన ముస్కర సంతోష్, సిరికొండకు చెందిన కందరి నరేష్ రెడ్డి, దూలూరు కు చెందిన గోపిడి కృష్ణారెడ్డి, లొత్తునూరుకు చెందిన ఆర్య తిరుపతి, సంగెం కు చెందిన మార వెంకట్రెడ్డి, జగిత్యాలకు చెందిన కనుమల్ల లింగమూర్తి, సుగుణాకర్ రావు, రాయికల్ కు చెందిన చంద్రశేఖర్ రెడ్డి 12 మందితో పాటు పేకాట శిబిరం నిర్వహిస్తున్న పుస్కర కిషోర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వారి వద్ద నుండి సుమారు 65 వేల ఐదు వందల రూపాయల నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కథలాపూర్ మండలం కు చెందిన పుష్కర కిషోర్ పెద్ద బోయిన శ్రీనివాస్ తో కలిసి పేకాటరాయుళ్ళకు ఫోన్ చేసి పిలిపించుకొని పేకాట శిబిరం నిర్వహిస్తాడని తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా పేకాట శిబిరం నిర్వహించిన ఆడిన కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

### సింగరేణిలో మైనింగ్, ఈ&ఎం అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మైనింగ్, ఈ అండ్ ఎం అధికారులను బదిలీ చేస్తూ శుక్రవారం యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఏజీఎం మెస్సు రామనాథం ను బెల్లంపల్లి సేఫ్టీ నుండి ఇక్కడే ఏరియా ఇంజినీర్ గా, ఎస్.ఈ లు పి. సాయినాథ్ ను సెంట్రల్ వర్క్‌షాప్, కార్పొరేట్ నుండి అడ్రియాల గనికి, ఏ. నటరాజ ప్రసాద్ ను సోలార్(కార్పొరేట్) నుండి టెక్నికల్ సర్వీసెస్ కార్పొరేట్‌కు, డివై ఎస్.ఈ గొడ్డేటి వేంకటేశ్వర్‌లును అడ్రియాల నుండి ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2కు, ఈ.ఈ ప్రవీణ్ కుమార్ ను మందమర్రి ఎస్.కే ఇంక్లైన్ నుంచి నైని ఏరియాకు,ఈ.ఈ. రాహుల్ గుప్తాను మందమర్రి ఆర్ కే పి ఓసీపీ నుండి ఇక్కడే కే కే ఓసీపీ కి, బి సురేందర్ ను శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్ నుండి యూ.ఎమ్.టీ.ఐ,ఆర్జీ-2కు,దార్ల సంతోష్ కుమార్ ను మందమర్రి కే కే ఓసీపీ నుండి ఎస్.కే ఇంక్లైన్ మందమర్రి కి, ఈఈ జే.లక్ష్మీ నారాయణను అర్జీ-3 ఓసీపీ-2 నుండి అడ్రియాల గని కి బదిలీ చేశారు. మైనింగ్ అదనపు మేనేజర్ బి.రవి శంకర్ మందమర్రి ఆర్కేపి నుండి మణుగూరు పీకే ఓసీపీ కి, ఎస్.ఈ కన్న కిషన్ కుమార్, మణుగూరు పీకే ఓసీపీ నుండి ఆర్జీ-3 ఓసీపీ-2 కు, ఎస్ ఈ కోడి కృష్ణ మూర్తి ఆర్జీ-3 ఓసీపీ-2 నుండి మణుగూరు పీకే ఓసీపీకి, డీ. వై.ఎస్.ఈ టి. మధుసూదన్ రావు మందమర్రి ఆర్.కే.పి ఓసీపీ నుండి మణుగూరు పీకే ఓసీపీకి, సీనియర్ అండర్ మేనేజర్ అప్పని రవి కుమార్ కార్పొరేట్ ఆర్&డీ నుండి మణుగూరు పీకే ఓసీపీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

### తెలంగాణ ఉద్యమకారుని సైకిల్ యాత్ర

**సూర్య ఓదెల**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వానికి శక్తిని అందించాలని తెలంగాణ ఉద్యమకారుడు, టి యు ఎఫ్ ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ పటేల్ అయ్యప్ప స్వామి మాల ధారణతో 41 దేవాలయాల దర్శనం సైకిల్ పై ప్రారంభించారు. ఈ యాత్ర పెద్దపల్లి జిల్లాలోని ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి శుక్రవారం రోజు చేరుకుంది. తెలంగాణ ఉద్యమకారుల నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొని శ్రీనివాస్ ను పూలదండల తో సత్కరించి, శాలువాలతో సన్మానం చేశారు. ఈ యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని స్వామివారిని కోరారు. ఉద్యమాకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఉద్యమకారులు మల్లికార్జున స్వామి కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టుల ఫోరం స్టేట్ కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్, నరసింహారెడ్డి, చింతకుంట వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పెద్దపల్లి జిల్లా వేల్పుల సదాశివ్, గట్టు సమ్మయ్య, చింత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారిని దర్శించుకున్న యూనియన్ బ్యాంక్ డిజీఎం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముక్కోటి ఏకాధశి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ అమ్మవారిని ఉత్తర ద్వారం ద్వారా యూనియన్ బ్యాంక్ కరీంనగర్ రీజీనల్ మేనేజర్ డి. అపర్ణ రెడ్డి అమ్మవారిని కుటుబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయం తరుపున ఆలయ కమిటి సభ్యులు రాచమల్ల ప్రసాద్ అనిత దంపతులు శాలువతో సత్కారించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేసారు.

### అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి సంబురాలు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని నారాయణ, సాయి జీనియస్, లిటిల్ జీనియస్, సిద్దార్థ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్ని తాకాయి. విద్యార్థులు సంప్రదాయక దుస్తులను ధరించి, నృత్యాలు చేసారు. ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల వేషాధారణలో, హరిదాసుల వేషాధారణలో, రైతుల వేషాధారణలో పిల్లలు సందడి చేసారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు పిన్నంశెట్టి జ్యోతిర్మయి, చౌకి రమేష్, మహాదేవ్ లు మాట్లాడుతూ అన్ని మతాల వారు వారి వారి సంప్రదాయాలు గౌరవిస్తూ తగువిధంగా పండుగలు జరుపుకోవాలని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో సంక్రాంతి పండగ పర్వదిన వేడుకలు జరుపుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రక రకాల ముగ్గులు వేసి పాఠశాలలో సంక్రాంతి శోభను నింపారు. విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చౌకి సుధా, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ

## అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం కోఆపరే టివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ యొక్క ఎన్నికల కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ నుండి కామరపు అశోక్ కుమార్ ఎన్నికల అధికారి గా ఎన్నికలు నిర్వహించారు ఇట్టి ఎన్నికల్లో ప్రతి డైరెక్టర్ పోస్టుకు సింగిల్ నామినేషన్ రావడంతో 9 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అదేవిధంగా హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు, డైరెక్టర్లుగా ప్రభాకర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి






రాజేష్ భరద్వాజ్ గంగయ్య ఇరుమల్ల శారద రాజేశ్వరి జల్లలుద్దీన్ అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హౌస్ బిల్డింగ్స్ సొసైటీని పటిష్టపరుస్తూ ప్రతి ఉద్యోగికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీంధర్ సింగ్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ మహిళా నాయకులు రమేష్ గౌడ్ సబితా రెడ్డి హర్మేందర్ సింగ్ మన్మీత్ సింగ్ మహేష్ బరిగేల శ్రీనివాస్ అజయ్ పాల్గొన్నారు.

## ముగిసిన ఖేలో భారత్ పోటీలు

**సూర్య, హుజురాబాద్**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించి ఖేలో భారత్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజున బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతికి ప్రత్యేక ముగ్గులలో బాలికలు నైపుణ్యం పొందాలని అన్నారు. ముగ్గులు మన సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పి. వెంకటరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి, డాక్టర్ వి. స్వరూప రాణి, ఏబీవీపీ నాయకుడు అజయ్, బిజెపి నాయకులు రావుల వేణు, ప్రభాకర్, వివిధ పాఠశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## కోర్టు ఆవరణలో ముగ్గుల పోటీలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయంలోని ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో మహిళ న్యాయవాదులతో పాటు వివిధ కోర్టులలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హుజురాబాద్ సబ్ జడ్జీ పిబి కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జీ పి. ఆలేఖ్య, మేజిస్ట్రేట్ లు గెడెం స్వాతి, పద్మ సాయి శ్రీ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలకు బహుమతులు పంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోయేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారం కై వినతి

**సూర్య, హుజురాబాద్**



ఆశా కార్యకర్తల వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పిఏ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కొప్పుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు వేతనం రూ. 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, అర్హులకు ప్రమోషన్, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు 50,000, అలాగే ఇన్సూరెన్స్ 50 లక్షలు ఉత్తర్వులు జారీ చేయాలని, అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శంకర్, ఆశ యూనియన్ అధ్యక్షురాలు తాడూరి లత, కార్యదర్శి కాలేశ్వరం పుష్పలత, ఏడుముల సుజాత, జంగ రమాదేవి, ముషం విజయలక్ష్మి, ఎండి. మదీన తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య కొత్తపల్లి**



ఈరోజు ముందస్తు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని స్థానిక సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సప్తగిరి వాకర్స్ అసోసియేషన్ పక్షాన ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు మరియు మహిళా ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శ్రీ చారగొండ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంతో సృజన దాగి ఉంటుందని వాటిని వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు అవసరమని, దీనిలో మహిళా ఉపాధ్యాయుని లు కూడా పాల్గొనడం ఆనందదాయకమని వారు తెలిపారు. ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసిన శ్రీ సప్తగిరి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులను వారు ఈ సందర్భంగా అభినందించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక స్పృహ, చైతన్యం ఇలాంటి పండుగలను జరుపుకోవడం వలన అలవాటుతాయని మరియు విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన సృజనాత్మకతను ఇటువంటి పోటీలు వెలికితీస్తాయని చదువుతోపాటు విద్యార్థులకు సాంస్కృతిక అంశాలు కూడా చాలా అవసరం అని వారు తెలిపారు. తదనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు మరియు మహిళా ఉపాధ్యాయునిలకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దిండిగాల మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. తిరుపతి ఉపాధ్యాయులు గాజుల రవీందర్, ప్రసాద్, రామారావు ,సత్యనారాయణరావు, శ్రీనివాస్, మంజూరలి తోపాటు అసోసియేషన్ ప్రతినిధులు అనవేణి శ్రీనివాస్, సత్యనారాయణ రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు . సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయునిలు ఉమామల్లేశ్వరి, గీత, అన్నపూర్ణ, భారతి, అపోలిన వెస్లీ,షబానా, మమతారెడ్డి, ప్రమీల, విజయలక్ష్మి, స్వర్ణలత వీరందరికీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**

పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగ ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావ్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కొత్త సురేష్ , వాసం అజయ్ ,మచ్చ కవిత ,ఎతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, బాలికల పాఠశాల, సింగాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలతో పలు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. అందమైన ముగ్గులు వేసి అమ్మాయిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, పున్నం చందర్, తులసీదాస్, వనమాల, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవానికి ముస్తాబవుతున్న వీరభద్ర స్వామి ఆలయం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం నందగిరి - కోట్ల నరసింహులపల్లి వీరభద్ర స్వామి దేవాలయం 34వ, వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది. ఈనెల 13 నుండి గంగజల సేకరణ తో ప్రారంభం అయి 17 పూర్ణాహుతి తో ముగుస్తుంది. వార్షికోత్సవం పూజా కార్యక్రమం లో మండలంలోని నలుమూల నుండి దేవాలయానికి వచ్చి మొక్కులు చెల్లించనున్నారు. రోజు వారీ కార్యక్రమాలలో భాగంగా ఆలయాకమిటి ఆధ్వర్యంలో దేవాలయాన్ని వైభవం గా అలంకరించనున్నట్లు తెలిపారు. మండలం లోని అన్నిగ్రామాల ప్రజలు పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు

## డా.బి ఆర్ అంబేద్కర్ సంఘ భవనాల ప్రారంభోత్సవం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 19 వార్డులో నూతనంగా నిర్మించిన డా.బి ఆర్ అంబేద్కర్ సంఘ భవనాల ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవితో కలసి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ.....కుల సంఘ భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నానని తెలిపారు. గుడి చెరువులో మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు పొందిస్తున్నామని అన్నారు.నిన్నటి రోజున గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా మరో 2 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణలో భాగంగా కాంస్య విగ్రహం ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్ కుమ్మరి శిరీష శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుమ్మరి శంకర్,, కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రం, ఇప్పాపుల అజయ్, నాయకులు, కూరగాయల కొమరయ్య, పుల్కం రాజు, అన్నారపు శ్రీనివాస్, తోట రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం, మండలంలోని ఇటిక్యాల, భూపతి పూర్,రామాజి పేట్, అల్లి పూర్ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, రామాలయం,లక్ష్మి నరసింహ స్వామి,వెంకటేశ్వర ఆలయాల్లో పండితులు జగన్మోహనాచార్యులు,చెరుకు రాజేశ్వర్ శర్మ,అర్చకులు సుదీర్ ప్రత్యేక పూజలు,అర్చనలు చేసి స్వామి వారిని ఉత్తర ద్వారము ద్వారా అందరికీ దర్శనం కల్పించారు.వివిధ గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు.అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథనాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు కొల రాజు, ఆయా గ్రామాల నాయకులు చంద్రశేఖర్,బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కనపర్తి శ్రీనివాస్, నేరెళ్ల లక్ష్మయ్య, రవీందర్, శ్రీపాద లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మోర విజయలక్ష్మి వెంకటేశ్,వేముల సతీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మావాగులలోకి వేరే ఊరి ట్రాక్టర్లు రావద్దు

## - ఇసుక ట్రాక్టర్లను ఆపిన కనగర్తి గ్రామస్తులు - అధికారులు చెప్పిన బేఖాతరు

**సూర్య కోనరావుపేట**

మా ఊరి వాగులోకి వేరే ఊరి ట్రాక్టర్లు రావద్దని కనగర్తి గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్లను నిలిపివేశారు. కోనరావుపేట మండలం కనగర్తి మూలవాగు నుండి ధర్మారం,నాగారం పలు గ్రామాల ట్రాక్టర్లకు రెవెన్యూ అధికారులు ఇసుక పర్మిషన్ ఇవ్వగా గ్రామస్తులు వేరే ఊరి ట్రాక్టర్లు రావద్దని నిలిపివేశారు. దీంతో ట్రాక్టర్ యజమానులు తహసీల్దార్ కు సమాచారం ఇవ్వగా రెవెన్యూ సిబ్బంది వచ్చి కనగర్తి గ్రామస్థులకు వివరించిన బేఖాతరు చేస్తూ ఇసుక తరలించకుండా ట్రాక్టర్లను వాపస్ పంపించారు. మా ఊరి ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తరలించాలనీ



వేరే ఊరి ట్రాక్టర్లు రావద్దని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కానీ ప్రభుత్వం కనగర్తిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయగా ప్రభుత్వ అనుమతులతో ఇసుకను తరలించాలన్న గత కొన్ని నెలలుగా గ్రామస్తులు అడ్డుపడుతున్నారని పలు గ్రామాల్లో ఇసుక దొరకక ఇంటి నిర్మాణాలు పలు అభివృద్ధి పనులు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కనగర్తి ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుక తరలిస్తూ అమాయక ప్రజల వద్ద ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.4 వేలు వసూలు చేస్తూ దండుకుంటున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతులతోనే ఇసుకను తరలించేలా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# గని ఆవరణలో గుండెపోటుతో కార్మికుడు మృతి

## - అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం ద్వారానే కార్మికున్ని కోల్పోయాం
## - ఐఎన్ టియుసి నేత బి.జనక్ ప్రసాద్



**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ జిడికె-2 బొగ్గు గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న గొల్లపల్లి నరేష్ కుమార్ (32) శుక్రవారం మొదటి షిఫ్ట్ లో గని ఆవరణలోనే గుండెపోటు రాగా ఆసుపత్రిలో ఆలస్యంగా చేర్పించడంతో మృతి చెందినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే మొదటి షిఫ్ట్ లో మాస్టర్ పడిన అనంతరం నరేష్ కుమార్ విధులలోకి వెళ్లే సమయంలో ఒక్కసారిగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడక కుప్పకూలిపోయాడు. వెంటనే తోటి కార్మికులు అతడి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆలస్యంగా అంబులెన్స్ గని ప్రాంతానికి చేరుకుని నరేష్ కుమార్ ను ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.



విషయం తెలుసుకున్న సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళ్లి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి బొగ్గు గని వద్ద అంబు లెన్స్ కార్మికులకు అందుబాటులో ఉండాలని, జిడికె-2 వ గనిపై అంబులెన్స్ అందుబాటులో ఉంటే నరేష్ కుమార్ మృతి చెందేవాడు కాదని అన్నారు. నరేష్ కుమార్ మృతుని గని ప్రమాదంగా పరిగణించాలని, కుటుంబ సభ్యులకు రావలసిన అన్ని రకాల నష్టపరిహారాలను సింగరేణి అధికారులు అందించాలని డిమాండ్ చేశారు. ఇకపై బొగ్గు గనుల ఆవరణలో తప్పకుండా అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## NATIONAL ASSESSMENT AND ACCREDITATIONCOUNCIL (NAAC) A

# అవార్డు పొందిన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల

**సూర్య తిమ్మాపూర్**

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల తిమ్మాపూర్ కరీంనగర్ కు NAAC కౌన్సిల్ వారు ఈనెల 3, 4వ తేదీలలో జరిగినటువంటి పరిశీలనలో కాలేజీ విద్య ఉద్యోగ,ఇతర ప్రమాణాలను గుర్తించి కళాశాలకు ఉన్నతమైన A గ్రేడ్ అవార్డును అందించారు. ఈవిజయాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తమ సంతోషాన్ని వెల్లబుచ్చుతూ అవార్డు తమ కాలేజీని మరింత సమర్ధవంతంగా, గురాత్మకంగా నడుపుటకు ప్రేరణ ఇస్తుందని




అంతేకాకుండా కళాశాల NBA గుర్తింపుకు, AUTONOMOUS కూడా అర్హత సాధిస్తుందని తెలియజేశారు. పరిశీలనకై వివిధ విద్యాసంస్థల నుండి విచ్చేసిన విద్యావేత్తలు కళాశాల ఆధునిక సదుపాయాలను క్రీడా మైదానాలను విద్యార్థులకు అందిస్తున్నటువంటి నాణ్యమైన విద్య, ఉద్యోగ సదుపాయాలకై కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్‌ను అభినందించారు. తరువాత కళాశాల ప్రిన్సిపల్ డా. జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల 2004 నుండి గుణాత్మకంగా నడుస్తుందని దానికి ప్రతిఫలమే ఈ విజయమని హర్షం వ్యక్తం చేస్తూ ఇకపై NBA, AUTONOMOUS పై దృష్టి సారించి విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ ఇంకా నాణ్యతను పెంపొందిస్తామని తెలియజేశారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- పోటెత్తిన భక్తులు**

**సూర్య కోనరావుపేట**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణలతో ఉత్సవమూర్తులను భజనలతో పల్లకిలో ఊరేగించి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారుజామునే బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మాజీ సర్పంచులు కొక్కుల భారతి, విజయ లక్ష్మారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేటకు మూడో రోజు ఎత్తిపోస్తున్న నీళ్లు

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజార్వాయర్‌లోకి మిడ్ మానేరు నీళ్ళను రెండు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు. రిజార్వాయర్‌లో 0.2 టీఎంసీ వరకు నీటిని ఎత్తిపోసామని, ప్రస్తుతం ప్రాజెక్టులో ఒక టీఎంసీ నీళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. మూడు రోజులపాటు రెండు పంపుల ద్వారా 0.2 టీఎంసి నీళ్ళను ఎత్తిపోసి శుక్రవారం సాయంత్రం నీటి తరలింపును నిలిపివేస్తామని ఈఈఅమరేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో మల్కాపేట రిజార్వాయర్ లోకి నీటిని విడుదల చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రిజార్వాయర్ లో మరో టీఎంసీని నింపి వేసవిలో పంటల సాగుకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య వేములవాడ**




శ్రీ చైతన్య స్కూల్లో ప్రస్తుత సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు ముగ్గులతో ఆటపాటలతో కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశము రైతే రాజు రైతు లేనిదే వ్యవసాయం ముందుకు సాగదని ఇలాంటి దేశంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో భాగ్యాలతో వెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీ విద్యా, ఈ జిఎం ముద్ర కుల రాజు, అకాడమిక కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జి అరుణ్, పిఈటి సుధాకర్ మరియు మారుతి ఏ.వో సుధీర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాసిల్దారుకు వినతిపత్రం చేసిన బిజెపి నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో 6 గ్యారంటిల్లో భాగంగా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీలైన 2,00,000/- లక్షల రుణ మాఫీ. 3,00,000/- లక్షల వడ్డీ లేని రుణాలు,రైతు భరోసా ఎకరాకు ఫసలుకు 7500/- లు, అలాగే నియోజకవర్గానికి భూసార పరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. మ్యానిఫెస్టోలో ప్రకటించిన పై హామీలను 100రోజుల్లో హామలు చేస్తామని చేయనందున వాటిని ఎటువంటి పరిమితులు లేకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల తహశీల్దార్ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ పాల్గొనగా కార్యక్రమంలో జిల్లా పార్టీ ఇ సి మెంబర్ చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి వేల్పుల రవి, తమ్మనవేని రాజు, కొయ్యడ శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి,దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎలుకపల్లి స్వామి, సంపత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,పల్లె కుమార్, పాశం సంపత్,నాంపల్లి శ్రీనివాస్,పోచమల్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య కొత్తపల్లి**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల మంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్కాలర్షిప్ల రీఎంబెర్స్మెంటు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందవలసిన న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని కోరారు.

# ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకు న్నారు. విద్యార్థులు సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే గాలిపటాలను విద్యార్థులు ఎగరవేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండుగ విశిష్టత విద్యార్థి విద్యార్థులకు తెలియజేసేలా రంగవల్లిలు భోగి మంటలు గాలి పటంలు వంటి వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ బిల్లా ఆనందం, ఉపాధ్యాయులు చంద్రమౌళి కృష్ణ హరి, రాంప్రసాద్ ఉపాధ్యయినిలు ఉన్నారు.

# సిరిసిల్ల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వందల సంవత్సరాల చరిత్ర కలి గిన సిరిసిల్ల పట్టణంలోని శ్రీశాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. భక్తులకు స్వామివారి ప్రసాద పానీయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ప్రశిష్టమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

# ఘనంగా సుందరగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

## - ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వరుడి దర్శనం - ఏకాదశి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు

## - గోవింద నామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామం లో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఈవో రాజ్ కుమార్, చైర్మన్ చొల్లేటి శంకరయ్య, ఆలయ నూతన ధర్మకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం నర్సింహాచార్యులు, అర్చకులు సుధీర్ చార్యులు, నవీన్ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. వేకుమజాము నుంచే స్వామి వారి దర్శనానికి ఆలయానికి భక్తులు భారీ ఎత్తున బారులు తీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, దేవస్థానం కమిటీ అన్ని విధాలుగా



ఏర్పాటు చేశారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజైన వైకుంఠ ఏకాదశి సందర్బంగా స్వామి వారిని దర్శించుకుంటే అన్ని శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. భక్తులు విష్ణు సహస్ర నామం పటించారు భజనలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఆలయ ధర్మకర్తలు గందె రాజయ్య, పూల లచ్చిరెడ్డి, దుబ్బ శ్రీనివాస్, బంక గట్టుమల్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సింగల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాస మధుసూదన్, దేవస్థానం మాజీ చైర్మన్ లు తాళ్ళపల్లి చిన్న రాజయ్య, తాళ్ళపల్లి సంపత్, గందె సంపత్, సింగల్ విండో డైరెక్టర్ తాళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల మల్లికార్జున్, ఎనగందుల శివ, పైడిపల్లి అంజయ్య, నిజానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ సమావేశం

**సూర్య వేములవాడ**

తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన వేములవాడ మున్నూరు కాపు సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు విస్తృతంగా ఏర్పాటు చేయాల్సిన రాష్ట్ర సమావేశాలు హైదరాబాదులో ఏర్పాటు చేయడం వల్ల కుల బాంధవులకు, జిల్లా అధ్యక్షులు పడుతున్న ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ఉత్తర తెలంగాణ ప్రాంతీయ ఉపకార్యాలయం వేములవాడలో ఏర్పాటు చేయడానికి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ జనవరి 19వ తేదీన ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణంలోని తూర్పు మున్నూరు కాపు సంఘ భవనంలో ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా జరుగనుందని, కావున 33 జిల్లా మండల గ్రామ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు బాజినేని రాజేందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ, తోట శంకర్, సాయిని పాపన్న, రాష్ట్రయూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పరీక్ష క్యీట్ల పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**

ధర్మారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడు, ఫౌచ్, పెన్నులను జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు విద్యను అభ్యసించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని, నవోదయ సీట్లు సాధించి గ్రామానికి మంచి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ పన్నాల అంజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, బ్లాక్అధ్యక్షులు సత్యనారయణ, డైరెక్టర్ బాపురెడ్డి, సాగర్, గంగాధర్, మల్లారెడ్డి, గణేష్, రాజారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




## పొత్తూర్ లో రైతులకు ఐపిఎల్ సంస్థ మందుల పై అవగహన.

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని పొత్తురు గ్రామం లో రైతులకు ఇండియన్ పోటాష్ లిమిటెడ్ వారు తయారు చేసి అందించే మందులు, ఎరువులను, వాటిని పంటలపై వాడే,




పిచికారీ చేయు విధానంపై అవగాహన కల్పించారు.పంటల్లో వేసే ఎరువుల యాజమాన్యం, నాణ్యత, ఎరువుల వాడకం పై రైతులకు ఐ పి ఏల్ రాష్ట్ర మేనేజర్ జాఫర్ మక్బూల్, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డిలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఏం.రాజేంద్రప్రసాద్, జిల్లా మేనేజర్ నిఖిల్, రైతులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 12 న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల నిర్వహణ.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఈ నెల 12 న (ఆదివారం)సంక్రాంతి పండగను పురస్కరించుకొని అలయన్స్ క్లబ్ 137 ఏ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలకేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించతలపెట్టినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు అల్లాడి ఆనంద్ శర్మ శుక్రవారం ప్రకటన లో తెలిపారు. ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయలకు బహుమతులను అందించబడుతుందని, ఆసక్తి వున్న వారు 89855 6663,క్లబ్ ప్రధానకార్యదర్శి కూనబోయిన బాలరాజు 9441516417,ల నెంబర్లను సంప్రదించగలరని కోరారు. పోటీల్లో పాల్గొనే రంగులు,సామాగ్రిని తెచ్చుకోవాలన్నారు.




## వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

స్వామి వివేకానందుని ఆశయాలను యువత కొనసాగించాలని ఎండపెల్లి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా ఎండపల్లి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాల్మీకి ఆవాసము-సేవా భారతి పిల్లలకు పండ్ల పంపిణీ,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా తాము సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యువత కోసం మండల స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఈ యూత్ అధ్యక్షుడు నగేష్, ఉపాధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి సుధీర్, ప్రచార కార్యదర్శి రాజేందర్, సభ్యులు కిరణ్, రవి, సతీష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు

### -కిక్కిరిసిన ఆలయాలు

### - ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తి దర్శనం

**సూర్య గంభీరావుపేట**



మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.ఈ రోజును విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి (రామాలయం) లో ఉదయం నుంచే సీతారామచంద్రస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు.గరుడ వాహనంపై స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

## మా ఐ కేర్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలోఉచిత కంటి శాస్త్ర చికిత్సలు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణం లోని కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుండి 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉపాధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు, మా ఐ కేర్ నిర్వాహకులు లయన్ ముబీన్ తెలిపారు.వీరందరని కోరుట్లలో శుక్రవారం దింపామన్నారు.ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ డా.అనూప్ రావు,నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మొహమ్మద్ అహ్మద్ పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానం

**సూర్య జమ్మికుంట**

రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ



ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. నల్ల బిల్లు వసులు లో స్టేట్ లో మూడో స్థానం, భువన్ లో వంద శాతం పూర్తి చేసుకొని నాలుగో స్థానములో నిలిచామని తెలిపారు జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని ఆదేశించారు పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## లలిత, శ్రీ కెన్ లీ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక ప్రకాశం గంజిలోని లలిత హై స్కూల్ నందు ముందస్తు భోగి సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి అంగరంగ వైభవంగా



నిర్వహించడం జరిగింది.ఇందులో కరస్పాండెంట్ బండ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా ఆదూరి ప్రతాపరెడ్డి ఏవో మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుండే చదువుతోపాటు పండుగలు వాటి విశేషతలు తెలుసుకోవాలని అన్ని రంగాల్లో ముందుండాలని తెలపడం జరిగింది .ప్రిన్సిపల్ బండ స్వప్న మాట్లాడుతూ మనుషులకే కాకుండా పశువులను కూడా పూజించడం మన సాంప్రదాయం ఈ మూడు రోజుల పండుగ యొక్క విశేషత భోగి రోజున పిల్లలకు భోగి పళ్ళు పోయడం భోగి మంటలు వేసుకోవడం సంక్రాంతి రోజున రకరకాల ముగ్గులతో అలంకరించుట గురించి గొబ్బెమ్మల గురించి విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండ శ్రీకాంత్, ప్రిన్సిపల్ బండ స్వప్న, ఏవో ప్రతాపరెడ్డి శ్రీ కెన్లి , లలిత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయాలకు పట్టం కట్టిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ ద్వారా పల్లె వాతావరణం అన్ని ప్రాంతాలలో వెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కరీంనగర్లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ లో శోభయామనంగా నిర్వహించినటువంటి ముందస్తు సంక్రాంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో చాలా గొప్పగా సమూహంగా ఏర్పడి పండుగను చాలా వైభవంగా జరుపుకోవడం ఒక గొప్ప ఆనవాయితీ అని నేటికీ సాంకేతిక పరిజ్ఞానం



పెరుగుతున్నప్పటికీ తరగని ఉత్సాహంతో సంక్రాంతి పండుగను చాలా గొప్పగా నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ఒక గొప్ప ప్రతీకని వారు గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది భోగిమంటలని, నోములు, పిండివంటలు, ఈ ఆచార సాంప్రదాయాలను చాలా గొప్పగా నిర్వర్తిస్తున్న ప్రజలకు అభినందనలు చెప్పారు. సంక్రాంతి పండుగ వాతావరణం పాఠశాల ప్రాంగణంలో కళ్ళకు కట్టే విధంగా ఏర్పాటు చేసినందుకు విద్యార్థులతో పాటు సిబ్బందిని వారు అభినందిస్తూ రానున్న రోజుల్లో విద్యార్థులందరూ కూడా సాంస్కృతిక సాంప్రదాయాలకు విలువ చేయడమే కాకుండా వాటిని అమలుపరిచి సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.వేడుకలలో భాగంగా విద్యార్థి ప్రదేశించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు రూపొందించినటువంటి పల్లె వాతావరణం ఆకర్షింప చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో సంబురంగా సంక్రాంతి వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



నగరంలోని హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ప్రాంగణ మంతా విద్యార్థులు వేసిన రంగవల్లులతో, గొబ్బెమ్మలతో సప్తవర్ణ శోభితంగా మారింది.విద్యార్థులు హరిదాసుల వేషాలలో చేసిన కీర్తనలు, చిన్నారులను దీవించే కార్యక్రమం భోగిపళ్ళు, భోగిమంటలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టిపొట్టి చిన్నారులచే ప్రదర్శించబడిన నృత్యాలు కార్యక్రమానికి మరింత శోభ ను చేకూర్చాయి. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంత రావు మరియు ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వ యకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

సూర్య, చొప్పదండి



చొప్పదండి మండలంలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలికలకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు భోగిమంటల చుట్టు నృత్యం చేస్తూ సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు,ఇన్చార్జి మేడి శంభయ్య,ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

నగరంలోని ANC ప్రీ ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకి ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిచారు.ధీనిలో భాగంగా చిన్నారులు హరిదాసు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులు చిన్నారులకి భోగి పళ్లు పోసారు.విద్యార్థులు ఆట పాటలతో వివిధ రంగవల్లులతో సందడి చేశారు. పాటశాలలో పాయసాన్ని వండి విద్యార్థులకి పంచి పెట్టారు. ముందుగా జాన్సన్ గ్లోబల్ పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్ రెడ్డి పాఠశాల మైదానంలో భోగిమంటలు వెలిగించి సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి. తల్లదండ్రులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు.ఇందులో పూరిపాక సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## మూడు పంటల రైతు భరోసా ఇయ్యాలని బిజెపి వినతి

సూర్య, చొప్పదండి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ మేనిఫెస్టోలో పెట్టిన ఏ పథకం అమలు కావడం లేదని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.భూమిలేని కూలీలకు 12వేలు చెల్లించాలని,రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని ప్రధాన మంత్రి పంటల భీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం 64 లక్షల మంది స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్,చల్లా అనూష్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట బాధాకరం

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర బుధవారం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టిటిడి బోర్డు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బాధితులను ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొక్కి సలాటలో గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తొక్కిసలాటలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తిరుపతికి లక్షలాది మంది భక్తులు నిత్యం వస్తుంటారని, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉంటాయని పేర్కొన్నారు.మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల సహాయం అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కృత్తిక నక్షత్రం సందర్భంగా కరీంనగర్ మండలం నగునూరులోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో కొలువైన శ్రీవల్లీ దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఫలపంచామృతాభిషేకం, విశేష హారతులు, పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.



## టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ లోని టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ యొక్క ఎన్నికల కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ నుండి కామరపు అశోక్ కుమార్ ఎన్నికల అధికారి గా ఎన్నికలు నిర్వహించారు ఇట్టి ఎన్నికల్లో ప్రతి డైరెక్టర్ పోస్టుకు సింగిల్ నామినేషన్ రావడంతో 9 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అదేవిధంగా హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా సంగెం లక్ష్మణరావు, డైరెక్టర్లుగా ప్రభాకర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రాజేష్ భరద్వాజ్ గంగయ్య ఇరుమల్ల శారద రాజేశ్వరి జల్లలుద్దిన్ అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హౌస్ బిల్డింగ్స్ సొసైటీని పటిష్టపరుస్తూ ప్రతి ఉద్యోగికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీంధర్ సింగ్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ మహిళా నాయకులు రమేష్ గౌడ్ సబితా రెడ్డి హర్మేందర్ సింగ్ మన్మీత్ సింగ్ మహేష్ బరిగేల శ్రీనివాస్ అజయ్ పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ లో సంక్రాంతి సంబరాలు

సూర్య కరీంనగర్ టౌన్



సంక్రాంతి పర్వదినం సందర్భంగా కరీంనగర్ వావిలాల పల్లిలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంబరాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు రంగవల్లి పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల ఆవరణను రంగులతో, గాలిపటాలతో అందంగా అలంకరించి ఎగురవేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన భోగిమంటల చుట్టూ విద్యార్థులు ఉత్సాహంగా తిరుగుతూ సంబరాలు చేసుకొన్నారు. విద్యార్థునులు మహిళా ఉపాధ్యాయునులకు గోరింటాకుతో వారి చేతులను అలంకరించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులకు బోగిపళ్ళను పోసి వారిపై లాంటి కీడు కలగకుండా వుండాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ రంగవల్లుల గొప్పతనాన్ని, సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతులకు ముఖ్యమైన పండుగ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజ్ కుమార్ , ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని రంగవల్లులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ ఉత్సవాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్తినేని శ్రీనివాస్ నియామకం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా మంకమ్మ తోటకు చెందిన సత్తినేని శ్రీనివాస్ ను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ లు బుధవారం నియమించి నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు యువజన అభివృద్ధికి తోడ్పడి, రాబోయే రోజుల్లో మున్నూరు కాపులకు యువజన సదస్సులు, సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపు యువతను చైతన్య పరచి, యువజన అభివృద్ధికి తోడ్పడడం జరుతుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్టం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్టం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్యాలలో ఎన్‌ఎస్‌వి అల్ఫోర్స్ పాఠశాలలో

# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య మల్యాల**

..సంక్రాంతి పండుగఆచారాల సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని పండుగ పల్లె శోభను పెంపొందిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారుమల్యాల ఎక్స్ రోడ్ లోనిఅల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో అట్టహాసంగా ఏర్పాటుచేసినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె శోభను తలపిస్తుందని మరియు ఈ పండగ ద్వారా సకల శుభాలు జరుగుతాయని తెలుపుతూ ఈ పండుగకు భారతదేశంలో చాలా విశిష్టత ఉన్నదని మన దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ పండుగను చాలా వేడుకగా కుటుంబ సభ్యుల ఆనంద ఉత్సవాల మధ్య గొప్పగా జరుపుకుంటారని చెప్పారుఈ పండుగను మన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో నాలుగు రోజుల పాటు చాలా గొప్పగా నిర్వహించుకుంటారని మొదటగా భోగి పండుగతో ప్రారంభమై రెండో రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ పండుగతో కార్యక్రమాలను పరిపూర్ణంగా నిర్వహించుకుంటారని చెప్పారు.



భోగభాగ్యాలు కలగడానికి భోగి పండుగను, సకల శుభాలు పొందడానికి సంక్రాంతిని, సౌభాగ్యం కలగడానికి కనుమ పండుగను చాలా ఆచార సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం గొప్ప ఆనందంగా భావిస్తారని నేటికి తరగని ఉత్సాహంతో ఈ గొప్ప సాంప్రదాయాన్ని పాటించడం మన భారత దేశ ఔన్నత్యానికి ఒక గొప్ప ప్రతీక కానీ చెప్పాడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి సంక్రాంతి వచ్చిందే తుమ్మెద... సంక్రాంతి వచ్చిందే తుమ్మెద వృత్య ప్రదర్శన చాలా ఆకర్షింపచేసింది పాఠశాల ప్రాంగణాన్ని పల్లె వాతావరణం తలపించే విధంగా చక్కగా అలంకరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అమాట్ టాపర్స్ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి..

### - ఇంటర్ బోర్డు అకడమిక్ జాయింట్ సెక్రటరీ వసుందర దేవి

**సూర్య మల్యాల...**

ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఇంటర్మీడియట్ బోర్డు అకడమిక్ జాయింట్ సెక్రెటరీ వసుంధరదేవి అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పరిశీలకులుగా వచ్చిన వసుంధర దేవి, జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణతో కలిసి మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం సందర్శించి రికార్డులను పరిశీలించి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులుసమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాన్ని ఏర్పరచుకొని మంచిగా చదివి జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.. మార్చిలో జరగనున్న పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలన్నారు.. విద్యార్థులు ఇప్పటినుండే పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని చదవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం నూతన ఏకగ్రీవం ఎన్నిక

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బాణాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బద్దం భాస్కర్ రెడ్డి, సెక్రటరీ బద్దం తిరుమల్ రెడ్డి,క్యాషియర్ బద్దం అనంతరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలి

### - సిరిసిల్ల రూరల్ సిఐ. మొగిలి

**సూర్య. ఇల్లంతకుంట**

రోజు రోజుకి పెరిగిపోతున్న సైబర్ నేరాలపై,అన్ లైన్ మోసాల పట్ల ప్రజలు, యువకులు అప్రమత్తంగా వుండాలని సిరిసిల్ల రూరల్ సిఐ. మొగిలి అన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన మేరకు శుక్రవారం మండలం లోని వంతడుపుల గ్రామంలో మీ కోసం-ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు,గంజాయి, ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి వుండాలని అన్నారు.గ్రామాల్లో ఏదేని సమస్య, సంఘటనలు జరిగే ప్రమాదం లో వున్నప్పుడు 100 డయల్ కు కాల్ చేయాలాని కోరారు.మూఢ నమ్మకాలను నమ్మవద్దన్నారు.వి పి ఓ అనిల్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక నవత ఇంగ్లీష్ మీడియం అలాగే మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు, వేసిన వివిధ రకాల రంగుల రంగుల ముగ్గులు .విద్యార్థులు ఎగరవేసిన గాలిపటాలు అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జితేందర్ ,నవత పాఠశాల కరస్పాండెంట్ నాగరాజులు మాట్లాడుతూ పండగలు అనాదికాల సాంప్రదాయాలను తెలియజేస్తాయని సాంకేతిక పరిజ్ఞాన ఈనాటి కాలంలో పండగలు అంతరించిపోతే సంస్కృతి సాంప్రదాయాలు లేకుండా పోతాయని నేటి తరానికి ఈ పండగలే సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య.ఇల్లంతకుంట**

మండల పాత్రికేయులు,టి యు డబ్ల్యు జే ఐ జె యు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మారుపాక అనిల్ కుమార్ కుమారుడు శ్రీవత్సవ రామ్ మొదటి జన్మదిన వేడుకకు శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఆశీర్వదించారు.ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్,,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానం

**సూర్య జమ్మికుంట**

రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు , పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు.



## రామాలయంలో వైకుంఠ ద్వార దర్శనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలో గల రామాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం ఘనంగా నిర్వహించడం జరిగింది .స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు

**సూర్య,రాయికల్**

చైనా మాంజా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ అన్నారు.చైనా మాంజా వల్ల పక్షులకు, మాన వులకు ప్రమాదం ఉందని,వాటిని నిషేధించడం జరిగిందని,దీని కారణంగా పలు షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, సంధ్య,కవిత, చంద్రశేఖర్ పాల్గొన్నారు

## వాణినికేతన్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య.ఇల్లంతకుంట**

మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే నూతన క్రాంతి అని, మూడు రోజులపాటు జరుపుకునే పండుగ అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం ఇళ్లకు చేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు రంగవల్లులు వేసి జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, కళ్యాణి, రేఖ, లావణ్య, సునంద, ఉష, రేణుక, జలజ, మౌనిక, స్వాతి, శాంత, పద్మ, షమీమా, మహాలక్ష్మి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు

### -కిక్కిరిసిన ఆలయాలు

### - ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తి దర్శనం

**సూర్య గంభీరావుపేట**

మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకా దశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.ఈ రోజును విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి (రామాలయం) లో ఉదయం నుంచే సీతారామచంద్రస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు.గరుడ వాహనంపై స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

## మా ఐ కేర్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలోఉచిత కంటి శాస్త్ర చికిత్సలు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణం లోని కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుండి 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉపాధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు, మా ఐ కేర్ నిర్వాహకులు లయన్ ముబీన్ తెలిపారు.వీరందరని కోరుట్లలో శుక్రవారం దింపామన్నారు.ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ డా.అనూప్ రావు,నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మొహమ్మద్ అహ్మద్ పాల్గొన్నారు.